విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

శుక్రవారం 18 ఏప్రిల్ 2025 8 పేజీలు

‘పది’ ఫలితాలు రాకుండానే

అడ్మిషన్లా..?

కార్పొరేట్ విద్యాసంస్థలకు లక్షల కోట్లు దోచిపెట్టడమే : ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయికుమార్

విశాలాంధ్ర-విజయవాడ: పదవ తరగతి ఫలితాలు రాకముందే తరగతులు నిర్వహించుకోవచ్చని మంత్రి నారా లోకేష్ చెప్పడం విడ్డురంగా ఉందని అఖిల భారత విద్యార్థి సమాఖ్య మండి పడింది. గురువారం ఏఐఎస్ఎఫ్ విజయవాడ నగర సమితి ఆధ్వర్యంలో దాసరిభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల మిగతా 2 లో ...

మైనార్టీల హక్కుల్ని హరిస్తున్న

వక్ఫ్ సవరణ చట్టం

ముస్లిం హక్కుల కోసం పోరాటాల్లో ముందుభాగాన నిలుస్తాం

సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్

విశాలాంధ్ర-చిలకలూరిపేట: కేంద్రంలోని బీజేపీ కుట్ర పూరితంగా ఉభయ సభలో ఏకపక్షంగా నిర్ణయించిన వక్ఫ్ సవరణ బిల్లుతో ముస్లింలకే కాక, రాజ్యాంగానికి తీవ్ర ప్రమాదం పొంచి ఉందని,ఇది ముస్లిం మైనార్టీల హక్కులను హరించివేసే కుట్ర అని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీవరప్రసాద్ ఆందోళన వ్యక్తం చేశారు. సీపీఐ కార్యాల యంలో గురువారం సీపీఐ ఆధ్వర్యంలో వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తూ ప్రజాసం ఘాలు, రాజకీయ పార్టీలు, ముస్లిం పెద్దలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన మారుతీ వరప్రసాద్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగానికి విరుద్ధంగా వక్ఫ్ బోర్డు బిల్లును సవరిస్తూ ఉభయ సభల్లో ఆమోదం చేసుకుందన్నారు. వక్ఫ్ ఆస్తులు కార్పొరేట్ సంస్థలకు కొల్లకొట్టే కుట్రల్లో భాగమే మిగతా 2 లో ...

అభివృద్ధికి చర్యలు

తర్వలో మరో ఫ్లై ఓవర్ పనులు : మంత్రి నారాయణ

విశాలాంధ్ర-విజయవాడ: విజయవాడ నగర అభివృద్ధికి చర్యలు తీసుకుని పనులు వేగవంత చేస్తామని రాష్ట్ర మున్సిపల్‌శాఖ మంత్రి పి నారాయణ స్పష్టం చేశారు. గురువారం విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై మంత్రి నారాయణ ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు బోండా ఉమా, గద్దె రామమోహన్, బోడె ప్రసాద్, కలెక్టర్ లక్ష్మీషా,వీఎంసి కమిషనర్ ధ్యానచంద్ర, ఇతర ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా వీఎంసీ పరిధిలో ఉన్న సమస్యలు, అభివృద్ధి మిగతా 2 లో ...

ఇళ్ల స్థలాలు ఇవ్వాలని నిరసన

బుద్ధ యోగ ఫౌండేషన్‌పై

చర్యలు తీసుకోవాలి

ఎస్పీ కార్యాలయం వద్ద నిరసన

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ప్రభుత్వ పాఠశాలల్లో యోగా టీచర్లుగా ఉద్యోగాలు ఇప్పిస్తామని శిక్షణ పేరుతో నిరుద్యోగుల వద్ద నుంచి రూ.3 నుంచి రూ.5 లక్షల వరకు వసూలు చేసి మోసం చేసిన బుద్ధ యోగ ఫౌండేషన్ నిర్వాహకున్ని వెంటనే అరెస్ట్ చేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వలి డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో బాధితులతో కలిసి ఎస్పీ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. అనంతరం ఎస్పీ సతీష్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వలి మాట్లాడుతూ ప్రభుత్వ హైస్కూల్‌లో యోగ టీచర్స్‌ను నియమించుకోవాలని రాష్ట్ర స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ ఆదేశాలు

ఇవ్వడంతో గుంటూరులో ఉన్నటువంటి బుద్ధ యోగా హెల్త్ ఫౌండేషన్ కొంతమంది నిరుద్యోగులకు రెండు నెలలపాటు యోగా శిక్షణ ఇచ్చి ప్రభుత్వ హైస్కూల్‌లో పనిచేసే విధంగా ఆదేశాలు ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో వందలాదిమంది యోగ ఇన్స్ట్రక్టర్స్ నియామకాలు జరిగాయని, నెలకు 35 వేల రూపాయలు జీతం ఇస్తామని చెప్పిన మిగతా 2 లో ...

కృష్ణా జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన గోపి

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : మచిలీపట్నం న్యాయస్థానంలో కృష్ణాజిల్లా ప్రధాన న్యాయమూర్తిగా జి. గోపి గురువారం బాధ్యతలు చేపట్టారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు, అదికారులు, కోర్టు సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. గతంలో ఇక్కడ న్యాయమూర్తిగా పనిచేసిన అరుణ సారిక చిత్తూరు జిల్లాకు బదలీ అయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోపి మాట్లాడుతూ అందరి సహకారంతో ప్రజలకు సత్వర న్యాయం జరిగేలా చూస్తానని తెలిపారు. కృష్ణాజిల్లాకు బదలీపై వచ్చిన జిల్లా జడ్జి గోపి విశాఖపట్నం ప్యామిలీ కోర్టులో న్యాయమూర్తిగా, అదనపు ప్యామిలీ కోర్టులో అదనపు న్యాయమూర్తిగా పనిచేసి మన కృష్ణా జిల్లాకు వచ్చిన ప్రధాన న్యాయమూర్తి జి.గోపికి శుభాకాంక్షలు తెలిపారు.

(మొదటి పేజీ తరువాయి)

మైనార్టీల హక్కుల్ని హరిస్తున్న

వక్ఫ్ సవరణ చట్టం

చట్ట సవరణ చేస్తున్నారని విమర్శించారు. మతతత్వ విధానాలను రాజ్యాంగంలోకి చొప్పించి ముస్లింల హక్కులను హరించే చర్యలకు పాల్పడడం విచాకరం అన్నారు. వక్ఫ్ బిల్లును తక్షణమే ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మసీదు విధ్వంసాలు, మూక హత్యలతో హిందుత్వ శక్తులు అరాచకం సృష్టిస్తున్నట్లు దుయ్యబట్టారు .ఇప్పుడు కొత్తగా వక్ఫ్ సవరణ చట్టం ద్వారా ముస్లిమ్ ల ధార్మిక, సామాజికంగా, సాంస్కృతి సంస్థలపై దాడి తలపెట్టిందని ఆరోపించారు.అంతవరకు లౌకికవాదులంతా ఏకమై కేంద్రంపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. వక్ఫ్ఆస్తుల పరిరక్షణకు నిర్దేశించిన చట్టాన్ని కాపాడుకునేందుకు మైనారిటీలు అందరు ఐక్యం కావాలని కోరారు. ముస్లిం మైనార్టీ హక్కుల కోసం జరిగే పోరాటాల్లో సీపీఐ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఎం రాధాకృష్ణ మాట్లాడుతూ ఈ చట్టం ద్వారా ఆస్తులు కబ్జా చేయటమే కాకుండా ఆస్తుల్ని దుర్మార్గంగా కాజేసేందుకు కుట్ర పన్నుతుందని పేర్కొన్నారు. లౌకిక పార్టీలుగా చెప్పుకుంటున్న కొన్ని పార్టీలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం వక్ఫ్ చట్టాన్ని బలపరచటాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. సీపీఎం నాయకులు పేరుబోయిన వెంకటేశ్వర్లు, ప్రతాపరెడ్డి. వక్ఫ్ సవరణ చట్టం ద్వారా ముస్లిమ్ ల ధార్మిక, సామాజికంగా, సాంస్కృతి సంస్థలపై దాడి తలపెట్టిందని ఆరోపించారు. హిందుత్వ మతోన్మాద ఎజెండా అమల్లో భాగంగా బిజెపి ప్రభుత్వం ముస్లిం ప్రజలపై విద్వేషాన్ని చిమ్ముతూ దాడులకు పాల్పడుతుందని ఆరోపించారు. కార్యక్రమంలో ముస్లిం నాయకులు ముఫీ అనస్‌ఖాన్, ముఫ్తీ ఖలీల్‌ఖాన్, సీపీఐ ఇన్‌చార్జి కార్యదర్శి తాళ్లూరి బాబురావు,ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ సుభాని, ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి దాసరి వరహాలు, ఏపీ మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, జన క్రాంతి పార్టీ అధ్యక్షులు షేక్ గౌస్, వీసీకే పార్టీ నాయకులు వంజా ముత్తయ్య, ప్రజాసంఘాలకు చెందిన బాజీ,మస్తాన్ వలి,జబ్బార్, యాసిన్, కరిముల్ల, జిలానీ, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి చర్యలు

ప్రణాళికపై సుదీర్ఘంగా చర్చించారు. నగరవాసులు ఇబ్బందులు పడకుండా వర్షాకాలంలో రోడ్లపై నీరు నిలువ లేకుండా ఉండేలా వరద నీటి కాలువల పనులు వెంటనే చేపట్టాలని అధికారులను మంత్రి నారాయణ ఆదేశించారు. మెప్మా లోని స్వయం సహాయక సంఘాల మహిళలకు ఉపాధి కల్పనపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రజాప్రతినిధుల సూచనలతో నగరంలో పార్కులు,రోడ్లు,ఇతర వసతుల కల్పనపై పలు నిర్ణయాలు తీసుకున్నారు. నగరంలో నుంచి గన్నవరం ఎయిర్‌పోర్టుకు వెళ్లేందుకు రోడ్ల కనెక్టివిటీ పెంచాలని ఆదేశించారు. త్వరలో మరో ఫ్లై ఓవర్ పనులు ప్రారంభం అవుతుండటంతో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని ఎన్ హెచ్ అధికారులను ఆదేశించారు. ఎయిర్‌పోర్టు కారిడార్ రహదారిలో గ్రీనరీ కి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి నారాయణ అధికారులకు సూచించారు.

ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని నిరసన

విశాలాంధ్ర-పొన్నూరు: అర్హులైన ప్రతి నిరుపేద కు సొంత ఇంటి కల నెరవేరాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ పొన్నూరు నియోజకవర్గం ఆధ్వర్యంలో గురువారం పొన్నూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమానికి గుంటూరు జిల్లా ప్రజానాట్యమండలి కార్యదర్శి ఆరేటి రామారావు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు పట్టణాలలో 2 సెంట్లు, పల్లెలలో 3 సెంట్లు స్థలాలు కేటాయించి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలన్నారు. గత ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే పట్టణాలలో 2 సెంట్లు, పల్లెలో 3 సెంట్లు ఇవ్వటంతో పాటు ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇస్తామని హామీ ఇవ్వడమే కాకుండా మంత్రి వర్గ సమావేశంలో తీర్మానం చేసి, జీవో విడుదల చేసిందన్నారు. ఆ జీవో ప్రకారం అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ కార్యాలయంలో వ్యక్తిగత అర్జీలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గేయ రచయిత దేవరకొండ శ్రీనివాస్, ఎల్లమ్మ, శారద మదీనా, షకీల, యశోద, సారమ్మ, పద్మావతి, రత్నకుమారి, సిపిఐ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'పది' ఫలితాలు రాకుండానే అడ్మిషన్లా!

సమావేశంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం సాయికుమార్ మాట్లాడుతూ అడ్మిషన్లు పూర్తిచేసుకుని ఏప్రిల్ 7 నుంచి 24 వ తారీకు వరకు తరగతులు నిర్వహించుకొని అనంతరం వేసవి సెలవులు ఇవ్వమని అసెంబ్లీలో తీర్మానం చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థులకు ఏ సమస్య వచ్చినా మేము అందుబాటులో ఉంటాము అదేవిధంగా అందరికీ ఉచిత విద్యను అందిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత సమస్యలను ప్రక్కన పెట్టారని అన్నారు. అధికారంలో ఉన్నవాళ్లంతా శ్రీ చైతన్య ,నారాయణ ,ఎన్నారై విద్యా సంస్థల యాజమాన్యాలే ఉన్నారని వాళ్లకి అనుకూలంగా విద్యా సంవత్సరాన్ని నూతనంగా మార్పులు చేయడం దుర్మార్గమన్నారు. ఈ మార్పుల వల్ల విద్యార్థులకు ఒరిగిందేమీ లేదు కేవలం కార్పొరేట్ ప్రైవేట్ విద్యా సంస్థలకు లక్షల కోట్ల రూపాయలను వ్యాపారంగా సొమ్ము చేసుకోవడానికి కేవలం ఉపయోగపడుతుంద న్నారు. మరి ముఖ్యంగా ఈ నెల 22వ తారీఖున పదవ తరగతి ఫలితాలు విడుదల చేయబోతున్నారు కానీ దానికన్నా ముందస్తుగానే అడ్మిషన్లు పూర్తి చేసుకోవచ్చు తరగతులు నిర్వహించుకోవచ్చు అని అనుమతులు ఇవ్వడం చాలా సిగ్గుచేటన్నారు. ప్రభుత్వం విద్యను దూరం చేస్తూ కార్పొరేట్ విద్యను ప్రోత్సహిస్తుందన్నారని, పేద మధ్యతరగతి విద్యార్థులకు ఉచిత విద్యను దూరం చేసే పద్ధతిలో అడుగులు వేయడం సరికాదన్నారు. అదేవిధంగా ఫీజు నియంత్రణ చట్టాన్ని వెంటనే అమలు అమలు చేసి ప్రతి ఒక్క ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు మరియు కళాశాలలో నోటీస్ బోర్డులో ఫీజులు వివరాలను ప్రతి ఒక్క విద్యార్థికి, తల్లిదండ్రులకు తెలిసే విధంగా పొందుపరచాలి లేనియెడలను పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కార్తీక్, కృష్ణాజిల్లా కార్యదర్శి సాదిక్ బాబు , విజయవాడ నగర అధ్యక్ష కార్యదర్శులు ఎస్ రంజిత్, జగదీష్, కోశాధికారి సురేష్, సహాయ కార్యదర్శి అభి, నాయకులు మధు తదితరులు పాల్గొన్నారు.

బుద్ధ యోగ ఫౌండేషన్‌పై చర్యలు తీసుకోవాలి

బుద్ధ యోగ హెల్త్ ఫౌండేషన్ యాజమాన్యాలు ఉద్యోగం చేరినప్పటి నుంచి ఉద్యోగ జీతాలు సక్రమంగా ఇవ్వలేదని, నియామకాలు చేపట్టిన వెంటనే ప్రభుత్వం స్కూళ్లలో ఉదయం నుంచి సాయంత్రం వరకు రెగ్యులర్ టీచర్లుగా పని చేయించుకోవడం జరుగుతుందని, జీతాలు చెల్లించడంలో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం యోగ ఇన్స్పెక్టర్లు మరియు అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రతపై ఆలోచించాలని డిమాండ్ చేశారు. బుద్ధ యోగ హెల్త్ ఫౌండేషన్, ఆయుష్ డిపార్ట్ మెంట్ ద్వారా అనుమతి తీసుకొని 2022 సంవత్సరంలో సయ్యద్ వలి (గుంటూరు) బుద్ధ యోగా హెల్త్ ఫౌండేషన్ ను స్థాపించారనీ, యోగా వాలంటీర్లు కావాలని ఇచ్చిన ప్రకటన ద్వారా చాలా మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారనీ వారికి దాదాపు 2 నెలలు యోగా శిక్షణ ఇచ్చి పరీక్ష లో నెగ్గిన వారికి యోగా సర్టిఫికేట్ ఇచ్చి విద్యా కమీషనర్ ద్వారా ఉచిత పోరుగు సేవలపై జీఓ తెచ్చి ఎంఈవో, డీఈవోల ద్వారా ప్రొసీడింగ్ ఆర్డర్స్ జారీ చేయించి యోగా సర్టిఫికెట్ పొందిన వారికి యోగా ఇన్స్ట్రక్టర్, యోగా అసిస్టెంట్స్ గా ప్రభుత్వ పాఠశాలలో నియమించారనీ. వీరికి మొదట 34 వేల జీతం అని అశ చూపి, తర్వాత 25 వేలు ఇస్తామని చెప్పి, విడతల వారిగా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 1400 మందికి పైగా పాఠశాలల్లో నియమించారనీ. 5-6 నెలలు రూ.17వేలు చొప్పున వారి ఖాతాల్లో జీతం జమ చేసి, మిగిలినది ప్రాఫ్, హెచ్ఆర్ఏ అని నమ్మించారని పీఎఫ్ ఖాతాలు ఎవరికీ ఇవ్వకుండా 14 నెలల నుండి జీతాలు ఇవ్వకుండా ప్రభుత్వం నిధులు ఇవ్వలేదని యోగ టీచర్లను ఇబ్బంది పెడుతున్న వారిపై చర్యలు తీసుకుని ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు. దాదాపు 24 నెలల నుండి ఇలా మభ్యపెడుతూ ఎదిరించి గట్టిగా అడిగిన వారిని ఫౌండేషన్ నుండి తొలగిస్తూ వారిని ఎవరికి చెప్పుకుంటారు చెప్పుకో మని బెదిరిస్తు మధ్య వర్తుల ద్వారా బక్కో అభ్యర్థి వద్ద రూ.3 నుంచి రూ.5 లక్షల వరకు వసూలు చేసి సర్వశిక్షా అభియాన్ ద్వారా ప్రభుత్వ పరం చేస్తామని ఆశ చూపి ప్రస్తుతం జీతాలు కూడా ఇవ్వలేదని, రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతం 1400 మంది యోగాటీచర్లు ఎన్నో బాధలు అనుభవిస్తూ పని చేస్తున్నారు. ఏం చేయాలో ఎవరికి వారి గోడు చెప్పు కోవాలో అర్థం కాక స్పందనలో అధికారులకు ఫిర్యాదు చేస్తే చంపుతామని బెదిరించడం సరికాదని అన్నారు. పాలకులు గాని, అధికారులు గాని చొరవ తీసుకొని వారి సమస్యను పరిష్కరించి జీతాలు వచ్చేలా చర్యలు తీసుకొని వారికి ఉద్యోగ రక్షణతో పాటు నుండి యోగ ఫౌండేషన్ సభ్యుల నుండి రక్షణ ఇప్పించ వలసిందిగా కోరారు. బుద్ధ యోగ హెల్త్ ఫౌండేషన్ వారిని సంప్రదిస్తే ఈనెల 15వ తేదీ లోపల జీతాలు చెల్లిస్తామని చెప్పి ఇప్పటివరకు ఎలాంటి జీతాలు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మస్తాన్ రావు, రెహ్మాన్, అల్లకబక్షు, సుభాని, భాదితులు సునీత, గొల్ల బాబ్జి, సంతోష్, అరుణ, విమల తదితరులు పాల్గొన్నారు.

రోడ్లన్నీ పరిశుభ్రంగా ఉంచాలి

నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగర రోడ్లన్నీ నిత్యం పరిశుభ్రంగా ఉండాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సంబంధిత అధికారులను ఆదేశించారు. కమిషనర్ నగర పర్యటనలో భాగంగా గురువారం ఎంజి రోడ్, సుర్యారావు పేట, నక్కల రోడ్డు, డోర్నకల్ రోడ్డు, ఏలూరు రోడ్డు, రామవరప్పాడు రింగ్ నేషనల్ హైవే, కనకదుర్గ వారధి ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లన్నీ పరిశుభ్రంగా ఉంచుతూ నగరాన్ని వ్యర్థ రహిత నగరంగా మార్చేందుకు పారిశుద్ధ్య నిర్వహణ పక్కాగా జరగాలని ఆదేశించారు. డివైడర్ల వద్ద ప్రత్యేక శ్రద్ధ పెట్టి రోడ్లను పరిశుభ్రంగా ఉంచేందుకు ఎప్పటికప్పుడు చెత్త, వ్యర్థాలను తొలగించాలని ఇన్‌చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్‌ను ఆదేశించారు. డివైడర్లలో హరితాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దటంతో పాటు నగరంలో కాలుష్యాన్ని తగ్గించే విధంగా మొక్కలను పెంచే విధంగా తక్షణ చర్యలు తీసుకోవాలని హార్టికల్చర్ డిప్యూటీ డైరెక్టర్ రామ్మోహన్‌ను ఆదేశించారు. ఈ పర్యటనలో పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చలివేంద్రాలు ఏర్పాటు అభినందనీయం

సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ: వేసవిలో చలివేంద్రాలు ఏర్పాటు అభినందనీయ మని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు అన్నారు. గురువారం 51వ డివిజన్‌లో సీపీఐ నాయకులు కామ్రేడ్ గూడేల శేషు జ్ఞాపకార్థం ఆయన పుట్టినరోజు సందర్భంగా ఆయన కుమారులు గూడేల మహేష్, గుణ, శ్రీనివాస్ మహల్ సెంటర్‌లో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని, చలివేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ వేసవికాలంలో చలివేంద్రాలు, మజ్జిగ పంపిణీ కేంద్రాలు మరింతగా నగరంలో దాతల సహకారంతో పార్టీ నాయకులు ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రభుత్వం కూడా వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలని, వడదెబ్బ తగల కుండా ఉండేందుకు మందులు, ఓఆర్ఎస్ వంటివి పంపిణీ చేయాలని కోరారు. ముందుగా గూడేల శేషు, రేణుక చిత్రపటాలకు పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటిం చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నగర కార్యదర్శి వర్గ సభ్యులు పంచదార్ల దుర్గాంబ, తాడి పైడియ్య, కొట్టు రమణారావు, కార్యవర్గ సభ్యులు సింగరాజు సాంబశివ రావు, స్థానిక నాయకులు దుర్గాశి రమణమ్మ, గుడేల శివ, వి.సింహాద్రి, కే. రాజేష్, కే.నరసింహారావు, కృష్ణ, కే.దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు : ఎంపీ

విశాలాంధ్ర-విజయవాడ: ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా ఎన్టీఆర్ జిల్లాలో నిర్వహించే జాబ్ మేళా ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు అవకాశాలను అందిపుచ్చుకొని ఉద్యోగం పొందడంతో పాటు మరొకరికి ఉద్యోగ అవకాశం కల్పించే స్థాయికి యువత ఎదగాలని ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ఆకాంక్షించారు. విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్భవన్లో గురువారం రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కల్పన శాఖ, డి.ఆర్.డి.ఎ - సీడాప్ సంయుక్తంగా 2025 సంవత్సరానికి సంబంధించి ఎన్టీఆర్ జిల్లాలో నిర్వహించనున్న జాబ్ మేళాల తేదీలు, నిర్వహించే ప్రదేశాల వివరాలతో రూపొందించిన క్యాలెండర్ ను ఎంపి కేశినేని శివనాథ్(చిన్ని), ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న జాబ్ మేళాను విజయవాడ పార్లమెంటు నియోజకవర్గంలోని "నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎన్టీఆర్ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్, ఎన్.ఐ.ఆర్.డి ప్రోగ్రామ్ నోడల్ ఆఫీసర్ ఎ.ఎన్.వి.నాంచారరావు, డిస్ట్రిక్ ఎంప్లాయ్మెంట్ ఆఫీసర్ వై.ఎస్.బ్రహ్మం, ఎన్టీఆర్ జిల్లా స్కిల్ డెవలప్ మెంట్ ఆఫీసర్ (డి.ఎస్.డి.వో) ఎస్.శ్రీనివాసరావు, జిల్లా ఎ.డి.ఎస్.డి.వో దుర్గాప్రసాద్, సిడాప్ . జాబ్స్ డిస్ట్రిక్ మేనేజర్ సుమలత పాల్గొన్నారు.

డిపో, కార్మికుల సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ ఆర్టీసీ డిపోలోని సమస్యలు, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రీజనల్ కార్యదర్శి కె.వి. రావు డిమాండ్ చేశారు. గురువారం నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుడివాడ ఆర్టీసీ డిపోలో కార్మికులు నిరసన ధర్నా నిర్వహించారు. యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కార్మికుల సమస్యలను డిపోలో ప్లేకార్డులు ద్వారా ప్రదర్శించి, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిరసన ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గుడివాడ డిపో అధ్యక్షుడు వాసు, సెక్రటరీ డి.ఎల్.ఎల్ మూర్తి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉయ్యూరు డిపో ఎదుట ఆర్టీసీ కార్మికుల ధర్నా

విశాలాంధ్ర-ఉయ్యూరు : తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఆర్టీసీ కార్మికులు గురువారం భోజన విరామ సమయంలో స్థానిక డిపో వద్ద నిరసన ధర్నా చేపట్టారు. నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు డిపో కమిటీ అధ్యక్షులు కృష్ణ ఆధ్వర్యంలో ఈ ధర్నా నిర్వహించారు. 1/ 2019 ఉత్తర్వులను వెంటనే అమలు చేయాలని, కార్మికులపై వేధింపులు తగ్గించాలని, అక్రమ సస్పెన్షన్లు ఆపాలని,ఆరోగ్య సెలవులపై పూర్తి జీతాలు అందించాలని వారి డిమాండ్ చేశారు. కార్మికులు నాయకులు పాల్గొన్నారు

'స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర'పై విస్తృత ప్రచారం

విశాలాంధ్ర-కూచిపూడి : స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి సంబంధించి శుక్రవారం ప్రజలందరికీ తెలిసే విధంగా. టాం-టాం..మరియు మైకుప్రచారంవిస్తృతంగాచేసి ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపీడీవో జే విమాదేవి గురువారం పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఈ నెల 19న అవగాహన కల్పించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

మానసిక దివ్యాంగులకు అన్నదానం

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : దివంగత నేత స్వర్గీయ దేవినేని రాజశేఖర్ (నెహ్రూ) 8వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో ఎన్టీఆర్ జిల్లా రైతు విభాగ అధ్యక్షుడు ఏలూరి శివాజీ వితరణతో శనగల రాధాకృష్ణ మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో అన్నదానంను వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు పట్టెం మనోహర్, పట్టణ ప్రధాన కార్యదర్శి పింగళి నరసింహారెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, రాష్ట్ర ఎస్టీ సెల్ నాయకులు లాహోరి బద్దు నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా వైకుంఠరావు, పట్టణ ప్రచార విభాగ అధ్యక్షుడు గోగుల వెంకయ్య, పట్టణ కార్మిక విభాగ అధ్యక్షుడు గంగోలు వినోద్ కుమార్, పట్టణ కార్యదర్శి దార్ల ప్రసన్న కుమార్, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మన్నే అప్పారావు, పట్టణ యూత్ ప్రధాన కార్యదర్శి గొట్టిపాళ్ళ సురేష్ అనిగండ్లపాడు గ్రామ పార్టీ అధ్యక్షుడు యానాల సురేష్ పాల్గొన్నారు.

సత్య ప్రకాష్కు డాక్టరేట్

విశాలాంధ్ర-కూచిపూడి : కూచిపూడి నాట్యంలో డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి పర్యవేక్షణలో పరిశోధన చేసిన కే.జీ.ఆర్.జె.సత్య ప్రకాష్(మచిలీపట్నం) గురువారం సాయంత్రం పీ.హెచ్.డి పట్టాను పొందారు. ఇదే విషయాన్ని సాయంత్రం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్ధేంద్ర యోగికూచిపూడి నాట్య కళా పీఠం పూర్వపు ప్రధాన ఆచార్యులు కళారత్న డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి తెలిపారు. హైదరాబాద్ బాచుపల్లిలోని శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రధాన కేంద్రంలోని కార్యాలయంలో వీసీ ఆచార్యనిత్యానందం రావు, రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు చేతుల మీదగా కూచిపూడి కళా ప్రక్రియలోని పాత్రల పరిశీలన అనే అంశంపై చేసిన పరిశోధనకు పీహెచ్డీ పట్టా పొందినట్లు వివరించారు. ఈనెల4న ఓపెన్ వైవాపరీక్షలో ఉత్తీర్ణుడైనట్లు తెలిపారు.

ఏఎంసీ చైర్మన్గా కోగంటి బాబు

విశాలాంధ్ర- కంచికచర్ల: కంచికచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా నియమితులైన కంచికచర్ల మండల టిడిపి అధ్యక్షులు, ఎంపీటీసీ కోగంటిబాబు, విజయవాడ ఎంపీ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)ను మర్యాద పూర్వకంగా కలిశారు. గురునానక్ కాలనీలోని విజయవాడ ఎంపీ కార్యాలయం ఎన్టీఆర్ భవన్లో గురువారం ఏఎంసీ చైర్మన్ కోగంటి బాబు పార్టీ నాయకులు గుత్తా రత్నం, పుల్లగూర సత్యనారాయణ, అల్లీ పాష, వేమా వెంకట్రావు, తాడవనేని లక్ష్మణరావు, షేక్ షబ్బీర్, కోపూరు ఫణి, గుత్తా ఓంకార్, రొంపిచర్ల శ్యాము తదితర పార్టీ నేతల నేతృత్వంలో ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)ను కలుసుకున్నారు. కోగంటి బాబుకి ఎంపి కేశినేని శివనాథ్ అభినందనలు తెలపారు. తనపై నమ్మకంతో కంచికచర్ల ఏఎంసీ చైర్మన్గా అవకాశం కల్పించినందుకు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)కు కోగంటి బాబు కృతజ్ఞతలు తెలిపి సన్మానించారు.

శాస్త్రవేత్తల క్షేత్ర సందర్శన

విశాలాంధ్ర-చల్లపల్లి : ఆచార్య ఎన్.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని ఘంటసాల కృషివిజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల బృందం బుధవారం లక్ష్మీపురం శివారు పుచ్చగడ్డ గ్రామంలో వేసవిలో మినుము పంటపై క్షేత్ర సందర్శన చేశారు. సమన్వయకర్త డా.డి.సుధారాణి పలు సూచనలు చేశారు. మినుము పంటలో రసం పీల్చే పురుగు నిర్మూలనకు ఇమిడక్లోప్రిడ్ 0.3 మి.లీ లేదా అసిటామిప్రిడ్ 0.2 గ్రాములు లేదా ఫిప్రోనిల్ 2 మి.లీ ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చెయ్యాలని తెలిపారు. తెల్లదోమ ఉధృతి గమనించడానికి పసుపు జిగురు అట్టలు ఎకరాకు 8 ఏర్పాటుచేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డా.ఎం. వెంకటలక్ష్మి, శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు.

కాలేషా కుటుంబానికి న్యాయం చేయండి

విశాలాంధ్ర-విజయవాడ: పంచాయతీరాజ్ డిపార్టుమెంటులో పనిచేసి మరణించిన షేక్ కాలేషాకు న్యాయపరంగా రావాల్సిన పదవీ విరమణ ప్రయోజనాలను మంజూరుచేసి ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలని ఏపీ ఎన్జీజీవో నేతలు జిల్లా పంచాయతీ అధికారిణి పి.లావణ్య కుమారిని కలిసి విజ్ఞప్తి చేశారు. ఏపీ ఎన్జీజీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డి.సత్యానారాయణరెడ్డి, కార్యదర్శి పి.రమేష్ డీపీవోతో మాట్లాడుతూ పంచాయితీరాజ్ డిపార్ట్మెంట్లో ఫిట్టర్గా 1981లో చేరిన కలీషా 2005లో పదవీ విరమణ చేసి 2024లో మరణించారని, వీరి సర్వీస్లో సర్వీస్ రెగ్యులర్ కాలేదని తెలిపారు. కలీషా సర్వీసును సరైన విద్యార్హతలు లేవని రెగ్యులర్ చేయలేదని అప్పటి అధికారులు, సిబ్బంది సరైన సమాచారం పైఅధికారులకు పంపకపోవడంతో రెగ్యులర్ కాలేదని వారి కుటుంబ సభ్యులు విద్యార్హత పత్రాలతో ఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.విద్యాసాగర్ వద్దకు వచ్చి చెప్పగా దస్త్రాన్ని పరిశీలించి కలీషా కుటుంబానికి న్యాయం జరిగేటట్లు చూడాల్సిందిగా సమస్యను డీపీవో దృష్టికి తీసుకెళ్లారు. ఎన్జీజీవో నేతల విజ్ఞప్తిపై డీపీవో లావణ్య కుమారి స్పందిస్తూ విచారించి వివరాలను ఉన్నతాధికారులకు పంపి కలీషా కుటుంబానికి న్యాయం చేస్తామని తెలిపారు. డీపీవోను కలిసిన వారిలో జిల్లా అధ్యక్షుడు డి.సత్యనారాయణరెడ్డి, కార్యదర్శి పి.రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.రమణ, మహిళా కార్యదర్శి శివలీల, విజయవాడ నగర అధ్యక్షులు సీవీఆర్ ప్రసాద్, సిటీ మహిళా కార్యదర్శి విజయశ్రీ ఉన్నారు.

ఆసుపత్రిలో ఎమ్మెల్యే తనిఖీ

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేటలోని క్లస్టర్ ఆరోగ్యకేంద్రాన్ని గురువారం తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పరిశీలించారు. ఆసుపత్రిలోని సదుపాయాల కల్పన, అదనపు అవసరాలపై ఈ సందర్భంగా వైద్యులను విచారించారు. అనంతరం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయనతోపాటు ఆసుపత్రి వైద్యాధికారులు, సిబ్బంది, అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పౌష్టికాహార పక్షోత్సవాలు

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని అప్పికట్ల, నాగపురం గ్రామాల అంగనవాడి కేంద్రాలలో పౌష్టికాహార పక్షోత్సవాలు నిర్వహించినట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్లు జి. అరుణకుమారి, ఎం. శివనాగమణి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలోని హెల్త్ సిబ్బంది, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులతోపాటు మహిళలు పాల్గొన్నారు.

అందరి గుండెల్లో నెహ్రూ బతికే ఉన్నారు : దేవినేని అవినాష్

విశాలాంధ్ర-విజయవాడ: మాజీ మంత్రి దేవినేని రాజశేఖర్(నెహ్రూ) గురువారం 8వ వర్ధంతి సందర్భంగా నగరంలో పలు ప్రాంతంలో వైసీపీ నాయకులు, అభిమానులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి ఘన నివాళులు అర్పించారు. ఆయన తనయుడు వైసీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్ నెహ్రూ ఘాట్ వద్ద నివాళులు అర్పించి మాట్లాడుతూ దేవినేని నెహ్రూ చనిపోయి ఎనిమిది సంవత్సరాలు అయినా అందరి గుండెల్లో ఆయన బ్రతికే ఉన్నారన్నారు. ఆయన అడుగుజాడల్లో నడిచినవారందరు ఎంతోమంది నేడు ఉన్నత స్థానాల్లో ఉన్నారని తెలిపారు. వైసీపీ హయంలో కృష్ణానది రిటైనింగ్ వాల్ నిర్మించి కరకట్ట ప్రజలకు అండగా నిలిచామని, వాల్ నిర్మాణానికి వైఎస్ జగన్ చిత్తశుద్ధితో కృషి చేశారని అన్నారు. రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమని, నెహ్రూ ఆశయ సాధనకు కృషి చేస్తామని అవినాష్ అన్నారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్సీ తలశిల రఘురాం, వైసీపీ సీనియర్ నాయకులు కడియాల బుచ్చిబాబు, డిప్యూటీ మేయర్, ఫ్లోర్ లీడర్స్, కార్పొరేటర్లు, పలువురు నేతలు పాల్గొన్నారు.

విద్యార్థుల కోసం ప్రచారం

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: శేరికల్వపూడి ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు తమ పాఠశాల పరిధిలోని పోలిమెట్ల, కూచికాయల పూడిలోని తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వివరించి తమ పిల్లల భవిష్యత్తుకు శేరికల్వపూడి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరినట్లు ప్రధానోపాధ్యాయులు జి.రాజేంద్రప్రసాద్ తెలిపారు. గురువారం పోలిమెట్ల, కూచికాయలపూడి, శేరికల్వపూడి లో కాంపెయిన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం పోలిమేట్ల, కూచికాయలపూడి శేరికల్వపూడి లోని విద్యార్థుల గృహాలకు వెళ్ళి ప్రభుత్వం అందించే పథకాలను, తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి విద్యార్థికి రూ.15000లు వస్తాయని తెలిపి, శ్రద్ధగా పిల్లలను పాఠశాలకు పంపాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లల ఆరవ తరగతి కి అడ్మిషన్ తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.స్వర్ణ కుమారి, ఎన్. లక్ష్మీ కుమారి, డి.భూషణం, ఎల్.ఇందిర (పోలిమెట్ల),వీరాంజనేయులు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా... నా క్లయింటు ఎన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలోని మొగల్రాజపురం డోర్.నెం. 40-2-27-ఎఫ్, టిఎఫ్-3, రాఘవరావువీధి, శ్రీసాయి అపార్ట్మెంట్, సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ వద్ద **కోడిమి వెంకట శైలజ, భర్త వెంకట సూర్యసత్యనారాయణ గారి** సంజాయిషీ పొంది తెలియజేయునది ఏమనగా నా క్లయింటు కడిమి వెంకట శైలజ గారు పటమట రైతుబజారుకి వెళ్లి వస్తూ **లింకు డాక్యుమెంటు నెం. 3228/1997** జిరాక్స్ తీయించుకుందామని జిరాక్స్ షాప్ వద్ద ఆగి చూసుకొనగా ఒరిజినల్ కనిపించలేదు. వెంటనే ఇంటికి వచ్చి మరలా ఇంటిలో వెతికి తన భర్త గారిని వెంట తీసుకొని దారి పొడుగునా అందరినీ విచారించినాము. లింకు డాక్యుమెంటు దొరకలేదు. కావున ఎవరికైన దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్సుకి తెలియజేయవలసిందిగా కోరడమైనది. లేనియెడల ఎవరికైనా దొరికిన యెడల పటమట పోలీసు వారికి అప్పగించవలసిందిగా కోరుచున్నాము.

Pelluri Divakar, B.A., LL.M
Advocate,
Labbipet, Vijayawada-10
Cell : 9441309968

విజయవాడ
తేది : 17-04-2025

'సూర్యఘర్' సద్వినియోగం చేసుకోండి : మంత్రి గొట్టిపాటి

విశాలాంధ్ర-ఉయ్యూరు : కేంద్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన సూర్యఘర్ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పిలుపునిచ్చారు. స్థానిక జెమినీ నగర్ వద్ద ఉన్న టిడ్కో గృహ సముదాయం వద్ద ఏర్పాటుచేసిన 33/11 విద్యుత్ కేంద్రాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సూర్యఘర్ పథకంతో కేంద్ర ప్రభుత్వం రూ.78,000లు సబ్సిడీ క్రింద అందిస్తోందని, ప్రతి నియోజక వర్గంలో పదివేల సోలార్ కలెక్షన్లు ఏర్పాటు చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామని, వీటి ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్తును వెయ్య మెగావాట్ల వరకు స్టోరేజ్ చేసేందుకు ప్రత్యేక బ్యాటరీలను ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు నేటి వరకు రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలు పెంచడం జరగలేదని, కావాలని కొన్ని దినపత్రికలు అసత్య ప్రచారాలు చేస్తున్నాయని ఆరోపించారు. వైకాపా ఐదు సంవత్సరాల పాలనతో రాష్ట్రాన్ని 20 సంవత్సరాలకు వెనక్కి నెట్టిన వారు తమ ప్రభుత్వాన్ని విమర్శించడం తగదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే బోడే ప్రసాద్, నగర పంచాయతీ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ, పలువురు తెలుగుదేశం జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

మల్లేశ్వరం మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా తులసిరావు

విశాలాంధ్ర-కృత్తివెన్ను : పెడన నియోజకవర్గం మల్లేశ్వరం మార్కెట్ యార్డ్ చైర్మెన్ గా కృత్తివెన్ను మండలానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు ఒడుగు తులసిరావును ప్రభుత్వం నియమించింది. కష్టపడే కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీలో ఎప్పుడు గుర్తింపు ఉంటుందని తులసిరావు నియామకంతో మరోసారి రుజువైందని మండల టిడిపి నాయకులు తమ సంతోషం వ్యక్తం చేశారు.

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-గంపలగూడెం : ఇంటర్‌లో 2024-25 సంవత్సరంలో ఉత్తీర్ణులు కానీ వారు ఏ సబ్జెక్టులో తప్పారో వారికి ఆ సబ్జెక్టులోప్రత్యేక తరగతులను ఏర్పాటు చేసి వారి ఉన్నత చదువులను ప్రోత్సహిస్తామని ఎమ్మెల్యే కొలకపూడి. శ్రీనివాసరావు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ గోగులమూడి. శ్రీ లక్ష్మి అధ్యక్షతన జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్లో ఉత్తీర్ణత కాలేదని అధైర్య పడవద్దు అని తాను విద్యార్థులకు అండగా ఉంటానని విద్యార్థుల తల్లిదండ్రులు వివరాలు తెలియజేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో తాసిల్దార్ రాజకుమారి ,ఎంపీడీవో నాగేశ్వరరావు ,జడ్పిటిసి కోట. సామ్యూల్ ,సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, సహకార సంఘాల అధ్యక్షులు, వీఆర్వోలు, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఇండి- గ్యాప్‌తో రసాయన అవశేషాలు లేని ఉత్పత్తులు

విశాలాంధ్ర-కూచిపూడి : వ్యవసాయ అధికారులు నిర్దేశించిన శాస్త్రీయ పద్ధతులలో సాగు సూత్రాలు పాటిస్తేనే గ్యాప్ పొలంబడి ద్వారా రైతులు పండించిన ఉత్పత్తులకుస్కోప్ సర్టిఫికేట్ వస్తుందని ఆంధ్రప్రదేశ్ సేంద్రియ ఉత్పత్తుల ధ్రువీకరణ అథారిటీ కృష్ణా జిల్లా ప్రాజెక్ట్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ షరీఫ్ అహ్మద్ పేర్కొన్నారు. మొవ్వ మండలం పెదసనగల్లు గ్రామంలోని మొవ్వ సాధికారిక ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ద్వారా వ్యవసాయ శాఖ ద్వారా గురువారంనిర్వహించి నఇండి గ్యాప్ పొలంబడి కార్యక్రమంలో పాల్గొనిరైతులను ఉద్దేశించి ప్రసంగించి పలు సూచనలు ఇచ్చారు.

తాళ్లూరి చారిటబుల్ సేవలు చిరస్మరణీయం : సౌమ్య

విశాలాంధ్ర-నందిగామ:- తాళ్లూరి చారిటబుల్ ట్రస్ట్ వారికి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య అభినందనలు తెలిపారు. స్థానిక దేవినేని వెంకటరమణ ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు 40 రోజులగా అందిస్తున్న కార్యక్రమంలో గురువారం ఆమె పాల్గొన్నారు. నిర్వాహకులను ఆమె దుశ్శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాళ్లూరి చారిటబుల్ ట్రస్ట్ వారు ఇటువంటి మానవతా సేవా కార్యక్రమాలు నందిగామలో ఎన్నో చేపట్టారనీ అన్నారు. కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, సిబ్బంది, రోగులు కూటమి నేతలు పాల్గొన్నారు.

రేపటి "రన్ ఫర్ జీసస్"ను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : క్రైస్తవ ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఈనెల 19న (శనివారం) "రన్ ఫర్ జీసస్"ను నిర్వహిస్తున్నామని దీనిని అన్ని క్రైస్తవ సంఘాలు జయప్రదం చేయాలని పిలుపు నిస్తున్నామని మాజీ డిప్యూటీ మేయర్ సిరిపురపు ఫిలిఫ్స్ గ్రిటన్, కాండ్రు సుధాకర్‌బాబు తెలిపారు. గురువారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ శనివారం ఉదయం 6.00 గం.కు బెంజ్ సర్కిల్ సెయింట్ పాల్స్ కెథడ్రల్ నుండి 5వ నెంబర్ రోడ్ నుండి సిఎస్ఐ సెయింట్ బాసిలికా వరకు యేసు క్రీస్తు పునరుదనాన్ని"రన్ ఫర్ జీసస్" (యేసు కొరకు పరుగు) ఉందన్నారు. రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో నగరంలోని అన్ని క్రైస్తవ సంఘాలు ఒకే వేదిక మీదకు వచ్చి నిర్వహించటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సంఘాలు పెద్దలు పాల్గొన్నారు.

3 నుంచి శేషాచలశ్రీనివాసుని బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర-గంపలగూడెం : పెనుగొలను శివారు మెట్టగుట్టలోని శ్రీశేషాచల శ్రీనివాసస్వామి వారి 35వ వార్షిక బ్రహ్మోత్సవాలు మే 3 నుంచి 5 వరకు మూడురోజులు ఆలయ ప్రధానార్చకులు తూమాటి. శ్యాంసుందర శ్రీనివాసాచార్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ పంది. వెంకట్రావు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా గురువారం బ్రహ్మోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి కమిటీ సభ్యులకు అందజేశారు.

ముగిసిన ఎస్.ఏ-2 పరీక్షలు

విశాలాంధ్ర-కూచిపూడి : 7వ తేదీ నుంచి ప్రారంభమైన సమ్మేటివ్ అసెస్మెంట్-2 పరీక్షలు గురువారం ముగిశాయి. మొవ్వమండలంలోని 70 ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలల్లో ఈ పరీక్షలకు 4,750 మంది విద్యార్థులు పరీక్షలు హాజరైనారు ఎంఈఓలు ఎన్. శివశంకరరావు, కేశ్రీలక్ష్మి పర్యవేక్షణలో ఆయా హెచ్ఎంలు నిర్వహించగా సి.ఆర్.పిలు వీరికి సహకరించారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

విశాలాంధ్ర-కూచిపూడి : పాఠశాలల్లో ఆకస్మికంగా జరిగే అగ్ని ప్రమాదాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను మొవ్వ అగ్నిమాపక సిబ్బంది తెలిపారు. కరస్పాండెంట్ ఏలేశ్వరపు రాధికా సుబ్రహ్మణ్యం, హెచ్ఎం వెంపటి బాపిరాజు పాల్గొన్నారు.

నీటిని వృధా చేయకండి

విశాలాంధ్ర, ఉయ్యూరు : నీటిని వృధా చేయవద్దని మండలంలోని కలవపాముల సర్పంచ్ పొనుగుమాటి బాలస్వామి పిలుపునిచ్చారు. గురువారం పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. కార్యదర్శి సాయిబాబు మాట్లాడుతూ గ్రామంలో ధూబా మాలపల్లి లో ఉన్న రక్షిత మంచినీటి పథకానికి అధునిక ఆర్వో పరికరాలు అమర్చి స్వచ్ఛమైన తాగునీటి సరఫరాకు చర్యలు చేపట్టామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది భాను, ఇసాక్, వెంకటేష్, నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

లేజర్ రిఫ్రాక్టివ్ సర్జరీ పై అపోహలు విడనాడాలి

విశాలాంధ్ర-విజయవాడ:- లేజర్ రిఫ్రాక్టివ్ సర్జరీ పై అపోహలు విడనాడాలని, లేజర్ రిఫ్రాక్టివ్ సర్జరీ అనేది లేజర్ సోర్స్‌ను ఉపయోగించి కళ్ళల్లోని కార్నియా వొంపును సరిదిద్దడం ద్వారా రోగికి కళ్ళద్దాల అవసరం లేకుండా సహాయపడే ఓ ప్రక్రియ అని ఎల్వీపీఈఐ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ ప్రేరణా శెట్టి తెలిపారు. ఈ మేరకు గురువారం నగరంలోని ఎల్ వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ కోడె వెంకటాద్రి క్యాంపస్ లో లేజర్ రిఫ్రాక్టివ్ సర్జరీ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ శస్త్రచికిత్సను సాధారణంగా మైయోపియా (హ్రస్వ దృష్టి), హైపర్‌మెట్రోపియా (దూర దృష్టి లోపం), ఆస్టిగ్మాటిజం (వక్రదృష్టి)లను సరిచేయడానికి చేయబడుతుందన్నారు. రోగి వయస్సు కనీసం 21 సంవత్సరాలు అయివుం డాలని, కనీసం ఒక సంవత్సరం పాటు స్థిరమైన దృష్టిని కలిగివుండాలని, అపవర్తన దోషం అతితక్కువగానూ, మితంగానూ ఉండాలని, రోగి కళ్ళు మంచి మందంగల కార్నియాలను కలిగివుండాలని, నీటికాసులు, కెరాటో కోనస్ లేదా కంటిశుక్లంలాంటి ఇతర కంటి వ్యాధులు ఉండకూడదన్నారు. లేజర్ రిఫ్రాక్టివ్ సర్జరీ ద్వారా 20/25 లేదా అంతకంటే మెరుగైన (కళ్ళద్దాలు లేకుండా డ్రైవింగ్ చేయగలిగేంత స్పష్టంగా చూడగలిగే) దృష్టిని పొందడం, అద్దాలపై ఆధారపడటాన్ని తగ్గించడం, చూపును త్వరిత గతిలో తిరిగి పొందడం, ఇలా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. లేజర్ రిఫ్రాక్టివ్ సర్జరీ లు అనేక రకాలుగా ఉన్నాయని, కంటి నిర్దిష్ట అవసరాల ఆధారంగా నేత్ర వైద్యులు సూచిస్తారన్నారు. లేసిక్ (లేజర్-అసిస్టెడ్ ఇన్ సిటు కెరాటోమి లేసిస్), పిఆర్‌కె (ఫోటోరిఫ్రాక్టివ్ కెరాటెక్టమీ), స్మైల్ (స్మాల్ ఇన్సిషన్ లెంటి క్యుల్ ఎక్స్‌ట్రాక్షన్), విధానాలు ఉంటాయన్నారు. రిఫ్రాక్టివ్ సర్జరీ అనేది ఎటువంటి నొప్పి ఉండదన్నారు. ఈ సర్జరీ ప్రక్రియ లో లక్షలాది మంది సంతృప్త రోగులతో, లేసిక్ 30 సంవత్సరాలకు పైగా నిర్వహించబడు తోందన్నారు. ఈ చికిత్స ద్వారా దీర్ఘకాలిక ఫలితాలు చాలా ఉన్నాయన్నారు. ఈ చికిత్స జరిగిన తర్వాత ఇకపై ఎప్పటికీ కళ్ళద్దాలు ధరించాల్సిన అవసరం ఉండదు అని చెప్పారు. లేజర్ రిఫ్రాక్టివ్ సర్జరీ అనేది అందరికీ ఒకే విధంగా పనికొచ్చే పరిష్కారం కాదని, సరైన ప్రక్రియను నిర్ణయించడానికి అనుభ వజ్ఞులైన నేత్ర వైద్యులను సంప్రదించడం అవసరమని అని తెలిపారు.

శ్రీ సెవెన్ హిల్స్ పాఠశాలలో స్నాతకోత్సవం

విశాలాంధ్ర-విజయవాడ : స్థానిక సీతారాంపురంలోని శ్రీ సెవెన్ హిల్స్ పాఠశాలలో చిన్నారుల స్నాతకోత్సవం వినూత్న రీతిలో జరిగింది. చిన్నారులకు వివేకానందుని వేషధారణతో కూడిన వస్త్రధారణను విద్యార్థులు ధరించి తమ తల్లిదండ్రులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వివేకానందుని వేషధారణను ఎన్నుకోవడంలో ముఖ్య ఉద్దేశము వివేకానందుని జీవితము ఎంతో మందికి ఆదర్శము. యువతకు స్ఫూర్తిదాయకము అని పాఠశాల కరస్పాండెంట్ దుర్గాప్రసాద్ రాజు తెలిపారు. సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుంటూ, భావితరాలకు అందజేయటమే మా పాఠశాల ముఖ్య ఉద్దేశమని ఆయన చెప్పారు. విద్యార్థులు దేశభక్తి గీతాలకు నృత్య ప్రదర్శనలు చేశారు. ప్రేక్షకులను ఆద్యంతము ఆకర్షింపజేసే విధంగా కార్యక్రమాలు జరిగాయి. తల్లిదండ్రులు మాట్లాడుతూ, ఇటువంటి పాఠశాలలో తమ పిల్లలను చదివించటం తమకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. చదువుతోపాటుగా నైతిక విలువలను చిన్న వయస్సు నుండి విద్యార్థులలో పెంపొందించుకోవాలని చల్లా లక్ష్మీ నారాయణ అన్నారు. వివేకానందుని వేషధారణలతో పాఠశాల ప్రాంగణం అంతా కళకళలాడింది. చిన్నారులతో స్వామి వివేకానందుడు ఉన్నట్టుగా వాతావరణం కనిపించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు రామకృష్ణ, జె.వి.షణత్ కృష్ణ, రాఘవరాజు. దుర్గాప్రసాద్, తల్లిదండ్రులు పాల్గొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ డి. సునీత కార్యక్రమం పర్యవేక్షించారు. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఎంతో ఉత్సాహంగా కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

మొవ్వలో పోషణపక్వాడ కార్యక్రమాలు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని మూడు సెక్టార్లలో గురువారం పోషణ పక్వాడ కార్యక్రమాలను నిర్వహించారు. మొవ్వసెక్టార్లో మొవ్వ-3వఅంగనవాడి కేంద్రంలో, కూచిపూడి సెక్టార్ పరిధిలో పెదముత్తేవి-3వ కేంద్రంలో, నిడుమోలు సెక్టార్ పరిధిలోని గూడపాడు, పాలంకిపాడు అంగన్వాడి కేంద్రాలలో ఈ వేడుకలు నిర్వహించారు. కిశోర్ బాలికలకు, గర్భవతులకు, బాలింతలకు పలు అంశాలపై అవగాహన కల్పించిన ఈ కార్యక్రమంలో ఆయా కేంద్రాల అంగన్వాడీ కార్యకర్తలతో పాటు సూపర్వైజర్లు ఏనుగు పుణ్యవతి (మొవ్వ), ఏఎస్ కళ్యాణి (కూచిపూడి), అబ్దుల్ సలీమున్నిసా(నిడుమోలు) పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థులకు ఎమ్మెల్యే చదలవాడ అభినందనలు

విశాలాంధ్ర-నరసరావుపేట: పట్టణంలోని నారాయణ కళాశాల ఇంటర్ పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థులు గురువారం నరసరావుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. విద్యార్థులు ఉపాధ్యాయులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఎమ్మెల్యే విద్యార్థులతో ఆప్యాయంగా పలుకరించి శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు

విశాలాంధ్ర-నరసరావుపేట: రానున్న సోమవారం జిల్లా కేంద్రం నరసరావు పేట పట్టణంలోని టౌన్ హాల్ వేదికగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించనున్నామని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు తెలిపారు. సాధారణంగా కలెక్టరేట్ లో నిర్వహించే పీజీఆర్ఎస్ వేదిక మార్పును ప్రజలు గమనించుకోవాలన్నారు. నియోజక వర్గ స్థాయిలో పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించడంలో భాగంగా ఈసారి నరసరావు పేట నియోజక వర్గాన్ని ఎంపిక చేశామన్నారు. ఏప్రిల్ మొదటి వారంలో చిలకలూరి పేట పట్టణంలో తొలిసారిగా నియోజక వర్గ స్థాయిలో పీజీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించగా ప్రజలు, ప్రజా ప్రతినిధుల నుంచి గొప్ప స్పందన వచ్చిందన్నారు. 300 వరకూ వినతులు అందాయన్నారు.

అన్నక్యాంటీన్‌ను పరిశీలించిన కమిషనర్

విశాలాంధ్ర - గుంటూరు సిటీ: స్థానిక అమరావతి రోడ్ ఐడి హాస్పిటల్ వద్ద గల అన్న క్యాంటీన్‌ని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు గురువారం పరిశీలించి, సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అన్నక్యాంటీన్లలో రూ.5కే ఆహారం అందడంపట్ల పేద ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. క్యాంటీన్ కి వచ్చే ప్రజల సంఖ్యకు అనుగుణంగా ఇండెంట్ పెంచుకోవాలని, ఏ ఒక్కరికీ ఆహారం అందలేదని ఫిర్యాదు రాకుండా చర్యలు తీసుకోవాలని అక్షయ పాత్ర సిబ్బందిని, నోడల్ అధికారులను ఆదేశించారు.

భారతమాత కళ కీర్తి సమాన్‌కు ప్రసాద్ ఎంపిక

విశాలాంధ్ర - వినుకొండ : వినుకొండకు చెందిన అంత ర్జాతీయ చిత్రకారుడు బొడ్డుచర్ల ప్రసాదరావుకు రాజస్థాన్‌కు చెం దిన కళ కంజి ఫౌండేషన్ వారు భారతమాత కళ కీర్తి సమాన్ అ వార్డుకు ఎంపిక అయ్యారు. దాని కి సంబంధించిన ఫోటో, షీల్డ్ సర్టిఫికెట్ గురువారం అందుకున్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన జ్యోతి లలిత కళ అకాడమీ వారు ఆన్లైన్ ఆర్ట్ ఎగ్జిబిషన్ , కాంపిటీషన్ నిర్వహించగా ఆన్లైన్లో 650 మంది పాల్గొనగా పదిమందికి బెస్ట్ ఆర్టిస్ట్ అవార్డు దక్కింది. మన ప్రసాదుకు పది మందిలో రెండవ స్థానం దక్కిం దని ఆయన తెలిపారు. విషయం తెలుసుకున్న పట్టణ ప్రముఖులు, తోటి కళా కారులు, వ్యాపారస్తులు ప్రసాదును మెచ్చుకొని అభినందనలు తెలిపారు.

ఎస్ఆర్ఎంలో యూకే ఎడ్యుకేషన్ ఫెయిర్

విశాలాంధ్ర - మంగళగిరి : అమరావతిలోని ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో యూకే ఎడ్యుకే షన్ ఫెయిరు నిర్వహించారు. ఎస్ఆర్ఎం యూనివర్సిటీ, అచీవర్స్ సంస్థ ఆధ్వ ర్యంలో ఈ విద్యా ప్రదర్శనను వర్సిటీ ఆడిటోరియంలో ఏర్పాటు చేశారు. బ్రిటన్‌కు చెందిన వివిధ యూనివర్సిటీల ప్రతినిధులు, విద్యావంతులు ఫెయిర్‌కు హాజరై విద్యార్థులకు పలు వివరాలను వెల్లడించారు. ఇంపీరియల్ కాలేజ్ ఆఫ్ లండన్, యూని వర్సిటీ ఆఫ్ ఈస్ట్ లండన్, బర్మింగ్ హామ్ సిటీ యూని వర్సిటీ, మాంచెస్టర్ మెట్రోపా లిటన్ యూనివర్సిటీల ప్రతినిధులు హాజరై విద్యార్థులకు విద్యా పరమైన అం శాలలో పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ఇండియన్ స్టూడెంట్స్ అండ్ అలుమ్ని యూనియన్ వ్యవస్థాపకులు డాక్టర్ పనమ్ ఆరోబా, యూకే పార్ల మెంట్ మాజీ సభ్యులు వీరేంద్ర శర్మ, ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఇంటర్నేషనల్ రిలేషన్స్ డైరెక్టర్ లక్ష్మీనరసింహన్ పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - దుర్గి : రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు సబ్సిడీ పై అందిస్తున్న వ్యవసాయ యంత్ర పరికరాలను పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం బడ్జెట్ లో వ్యవసాయ, దాని అనుబంధ రంగాల శాఖలకు పెద్ద పీట వేస్తోందని అన్నారు. మండల వ్యవసాయ శాఖ అధికారి అమీర్ రెడ్డి మాట్లాడుతూ .2024- 25 బడ్జెట్ కింద దుర్గి మం డలానికి 41 లక్షల విలువ గల గొర్రు సెట్లు,త్రైవాన్ స్ప్రేయర్లు,రోటోవేటర్లు తదితర యంత్ర పరికరాలు రాయితీల పై మంజూరు చేశారని, వాటిని ఈరోజు ఎమ్మెల్యే చేతుల మీదుగా రైతు లబ్ధిదారులకు అందించడం సంతోషకరమని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి యేచూరి సునీత సాయి శంకర్, ఏడీఏ జగదీశ్వరరెడ్డి, లింగా రమేష్, గరిణె రమేష్, పులిహోరి,వెలిదండి శ్రీనివాసరావు, వెల్దుర్తి, మాచర్ల, రెంటచింతల, దుర్గి మండలాల వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

ఉద్యోగుల క్రమబద్ధీకరణ అమలు చేయాలి

విశాలాంధ్ర పెదకూరపాడు: భారతీయ ప్రామాణికల ప్రకారం ఆరు సంవత్సరాలు పాటు విధులు పూర్తిచేసిన సిహెచ్ ఓలు, ఎంసిహెచ్‌పిలను క్రమబద్ధీకరించాలని, పని ఆధారిత ప్రోత్సాహాలు క్రమబద్ధీకరణ చేయాలని, ఎన్‌హెచ్ఎం ఉద్యోగులతో సమానంగా 23 శాతం వేతన సవరణ చేయాలని, ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేస్తూ పల్నాడు జిల్లా పెదకూరపాడు మండలం పరిధిలోని 75 త్యాళ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, ఎం సి హెచ్ పి లు గురువారం శాంతియుత నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సిహెచ్‌ఓల అధ్యక్షురాలు అనుపమ మాట్లాడుతూ పైన పేర్కొన్న తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేలా ప్రభుత్వం కృషి చేయాలని, రాష్ట్ర సంఘం పిలుపుమేరకు దశలవారీగా నిరసనలు చేస్తున్నామని అన్నారు. డిమాండ్లు పరిష్కరించకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వినోద్ బాబు, సంఘ నాయకులు రాగిణి, ఖాశీదా, మేరీ, శివకుమారి, రజని, మల్లేశ్వరి, రమా దేవి, హుస్సేన్ పాల్గొన్నారు.

నిషేధిత ప్రతి విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర - వినుకొండ : వినుకొండలోని విత్తన షాపులను గురువారం కమిషనర్ కార్యాలయం సహాయ వ్యవసాయ సంచాలకులు ఆర్.శశి ధర్ రెడ్డి, ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్ వ్యవసాయ అధికారి సురేష్ వినుకొండ మండల వ్యవసాయ అధికారి జి.వరలక్ష్మి విత్తన షాపులను తనిఖీ చేసి హెచ్టి (హెచ్. టి)టెస్టులను నిర్వహించారు. విత్తనాల షాపులు విత్తనం నిల్వలు వచ్చిన వెంటనే మండల వ్యవసాయ అధికారికి తెలియచేయాలని, రైతులకు బిల్లుతో మాత్రమే విత్తనాలు విక్రయించాలని, బిల్లులో లాటు నంబర్ తప్పనిసరిగా నమోదు చేయాలని తెలిపారు. రైతులు తాము కొనుగోలు చేస్తున్న విత్తనాలు బిల్లును, ఖాళీ సంచిని పంట కాలం పూర్తయ్యే వరకు దాచుకోవాలని అన్నారు.

ప్రకృతి వ్యవసాయం తప్పని సరిగా చేయాలి

విశాలాంధ్ర - పెదకూరపాడు : మండల కేంద్రమైన పెదకూరపాడు ఆర్ఎస్‌కెలో మండల స్థాయి వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖలు, సెర్ప్ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయశాఖలతో మండలం లెవెల్ కన్వర్జెన్సీ మీటింగ్ గురువారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి ఎమ్ ఏ ఓ శాంతి హాజరై మాట్లాడుతూ రాబోయే ఖరీఫ్ పంటకు ముందు ప్రతి ఒక్క రైతు తన పొలం లో పీఎండీస్(నవధాన్య విత్తనాలు)చల్లాలని చూచించారు. ప్రకృతి వ్యవసాయ విధానాలు ఆచరించడం ద్వారా చీడ పీడల్ని నివారించవచ్చని ప్రధాన పంట ఖర్చు తగ్గి, ఆదాయం పెరుగుతోంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దర్శి శేషా రావు రంగయ్యకు వెంకటేశ్వర సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఎమ్ సునీత, మండల సీసీలు శ్రీనివాస రావు, ప్రసాద్ మండల సమాఖ్య అధ్యక్షురాలు శివ రంజని, విఓఏలు, వి ఏఏలు, జిల్లా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వైపీస్వాతి, ఎన్ఎఫ్ఎ నందకుమార్, బి అప్పలరాజు డివిజన్ మాస్టర్ ట్రైనర్ మధు బాబు, యూనిట్ ఇంచార్జీ అమూల్య పాల్గొన్నారు.

శివశక్తి సంకల్పం అభినందనీయం

ప్రభుత్వ చీఫ్ విప్ జీవి

విశాలాంధ్ర - వినుకొండ : విద్యలో ప్రతిభ కనబరుస్తున్న పేద విద్యార్థులకు ఉన్నత చదువును అందించే సంకల్పంతో శివశక్తి ఫౌండేషన్ ముందుకు సాగటం అభినందనీయమని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అన్నారు. గురువారం స్థానిక ఫౌండేషన్ కార్యాలయంలో చీఫ్ విప్ సతీమణి, ఫౌండేషన్ ఛైర్మన్ గోనుగుంట్ల లీలావతి అధ్యక్షతన మెప్మా ఆర్పీల సమావేశం జరిగింది. చీఫ్ విప్ జీవి ఆంజనేయులు ముఖ్యఅతిథిగా హాజరై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్పీ మహిళలకు చీరలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్నివిధాలా అభివృద్ధి చెందాలన్న సంకల్పంతో సిఎం చంద్రబాబు అనేక ప్రోత్సాహకాలను అందిస్తున్నారని అన్నారు. శివశక్తి ఫౌండేషన్ ద్వారా పేద ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు చేస్తుందని, పేద విద్యార్థులకు ఉన్నత చదువుకై సహాయం చేయడంలో లీలావతి ప్రత్యేక దృష్టి సాధించాలని ఆయన సూచించారు. ఫౌండేషన్ ఛైర్మన్ లీలావతి మాట్లాడుతూ విద్యలో ప్రతి పని కనబరిచి రాణించే పేద విద్యార్థులకు ఫౌండేషన్ సహాయ సహకారాలు అందించి అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు, నరసరావుపేట ఆర్డీవో మధులత మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్, క్లస్టర్ ఇంచార్జ్ పివి సురేష్ బాబు మెప్మా ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న వ్యక్తులు అరెస్ట్

విశాలాంధ్ర - తాడేపల్లి : తాడేపల్లి కృష్ణ కెనాల్ జంక్షన్ రైల్వే స్టేషన్ పరిధిలో గంజాయి అమ్ముతున్నారన్న సమాచారంతో గురువారం తాడేపల్లి సిఐ బి.కళ్యాణ్ రాజ్ తమ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి నాలుగు కేజీల గంజాయిని పట్టుకున్నారు. ఈ కేసుకు సంబంధించి మంగళగిరి నార్త్ డిఎస్పి సిహెచ్ మురళీకృష్ణ తాడేపల్లి పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు తాడేపల్లి సిఐ కళ్యాణ్ రాజ్ ఆధ్వర్యంలో తాడేపల్లి కృష్ణ కెనాల్ జంక్షన్ రైల్వే స్టేషన్ పరిధిలో నలుగురు యువకులు పీత దినేష్ కుమార్, కోడె సూర్య గణేష్, మల్లి శెట్టి అనిల్, కళ్యం అనిల్ రెడ్డి, గంజాయి సేవిస్తూ అమ్ముతున్నారని వారి వద్ద నుండి నాలుగు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. అక్రమంగా గం జాయి సేవించిన అమ్ముతున్న కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో సీఐ బత్తుల కళ్యాణ్ రాజు, ఎస్సై ఖాజావలి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

తాడేపల్లి ఎస్ఐగా ప్రతాప్ కుమార్

విశాలాంధ్ర - తాడేపల్లి : తాడేపల్లి నూతన ఎస్సైగా ప్రతాప్ కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మంగళగిరి నార్త్ డిఎస్పి మురళీకృష్ణను కలిసి పూల కుండీ బహూకరించి ధన్యవాదాలు తెలిపారు. గతంలో ప్రతాప్ కుమార్ తాడేపల్లి, తెనాలి, దుగ్గిరాల, ఎస్సైగా విధులు నిర్వహించారు. ఇటీవల తెనాలి నుంచి తాడేపల్లికి బదిలీ అయి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సిఐ కళ్యాణ్ రాజు, ఎస్సై ఖాజావలి, పోలీస్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

విశాలాంధ్ర

ప్రజా కళాకారులు అన్నవరపు రాములు మృతి

విశాలాంధ్ర - వినుకొండ : వినుకొండ ప్రాంతంలో అనేక సంవత్సరాలుగా ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు ఒక నటుడిగా, కళాకారుడిగా సుదీర్ఘ కాలం ప్రజా కళాకారుడుగా పనిచేసిన వృద్ధాప్యంతో గురువారం అన్నవరపు రాములు (90) మృతి చెందారు. ఆయన భౌతిక కాయాన్ని గురువారం వినుకొండ ఏరియా సీపీఐ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, రాయబారం వందనం, కొప్పరపు మల్లికార్జునరావు, పిన్నబోయిన వెంకటేశ్వర్లు, సోడాల పుల్లయ్య, షేక్ మస్తాన్ హజరై రాములు భౌతికాయానికి ఘనంగా నివాళులర్పించారు. రాములతో కలిసి గుంటూరు, ప్రకాశం జిల్లాలో భాగవతం నృత్య నాటిక ప్రదర్శించిన ఆయన తోటి కళాకారులు సీనియర్ న్యాయవాది పి జె. లూకా, రాయబారం వందనం ఆయనకు నివాళులర్పించారు. అన్న వరపు రాములు వినుకొండ ప్రాంతంలో కళాకారుడు గానే గాక నాలుగవ తర గతి ఉద్యోగ సంఘానికి చాలా కాలం నాయకత్వం వహించారు. ఆయన గతంలో వినుకొండలోని ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ లో ఉద్యోగం చేసి రిటైర్డ్ అయ్యారు. పలు సందర్భాలలో ప్రజా కళాకారుడిగా, సాంఘిక నాటకాలలో దర్శకుడిగా, నటుడిగా ఆయన అవార్డులు పొందారు. ఈయన మృతికి భూ భాగవతం నృత్యం నాటిక గాయకులు బి. బాచి, తోటి కళాకారులు తమ సంతాపాన్ని తెలిపారు.

కేఎల్‌యూలో ఫుడ్ టెక్నాలజీ విద్యార్థులకు బహుమతులు పంపిణీ

విశాలాంధ్ర - తాడేపల్లి : కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీలోని ఫుడ్ టెక్నాలజీ విభాగంలోని విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవం జరిగినట్లు ఆ విభాగాధిపతి డాక్టర్ కె.శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫుడ్ టెక్నాలజీ విభాగంలోని విద్యార్థులకు పరిశోధనలపైన నిర్వహించిన పోటీలలో అత్యుత్తమ పరిశోధనా పత్రాలను సమర్పించి, ప్రచురించిన వారిలో ప్రతీ విద్యా సంవత్సరం నుండి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలకు విద్యార్థులను ఎంపిక చేసి గురువారం సఫలత సమ్మేళన్-2025 అనే పేరుతో ఏర్పాటు చేసిన సదస్సులో వారికి ప్రథమ బహుమతికి రూ.2500, ద్వితీయ బహుమతికి రూ.2000, తృతీయ రూ.1000 రూపాయల నగదు బహుమతులను అంద జేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కాంటినెంటల్ కాఫీ ప్యాక్టరీ నుండి ప్రొడక్షన్ హెడ్ డాక్టర్ జె.విజయశాంతి, ఆపరేషనల్ హెడ్ కె.విశ్వనాథ్ లు ముఖ్య అతిథులుగా హాజరయి విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్థ సారధివర్మ, ప్రోవీసీలు డాక్టర్ ఏవీఎస్.ప్రసాద్, డాక్టర్ కె.రాజశేఖరరావు, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగం ఇంచార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్, ఫుడ్ టెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ కె.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

'ఐఎన్‌టీఎస్ఓ'లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - గుంటూరు వైద్యం : ఇటీవల జాతీయ స్థాయిలో జరిగిన ఇండి యన్ నేషనల్ టాలెంట్ టెస్ట్ ఒలింపియాడ్ తుది ఫలితాల్లో స్థానిక చెంచుపేట తెనాలి, బాపట్ల, పొన్నూరు, చీరాల శ్రీచైతన్య స్కూలు విద్యార్థులు విజయ దుందుభి మోగించారని శ్రీ చైతన్య స్కూలు ఏజీఎం డాక్టర్ నూతలపాటి అంజయ్య పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం పాఠశాల ఆవరణలోని సమావేశ హాలులో అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ ఐఎన్‌టిఎస్ఓ ఒలంపియాడ్ తుది ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన నలుగురు విద్యార్థులకు గ్రాండ్ ప్రైజ్ కింద లాప్‌టాప్‌లు, ప్రథమ బహుమతి కింద 14 ట్యాబ్‌లు, ద్వితీయ బహుమతి కింద 15 మంది విద్యార్థులకు ట్యాబ్‌లు, అలాగే 16 మంది విద్యార్థులకు మూడవ బహుమతి, పది మందికి నాలుగో బహుమతి, 5వ బహుమతి 29 మందికి ఆయా స్థాయిల వారీగా ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఆర్ఐ అప్పాజీ, కో-ఆర్డినేటర్ గోపీచంద్, గౌరీలు విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ కె.మాధురి, రాధా, లక్ష్మీపతి, పద్మావాణి, భాష, హరిబాబు, మాధురి, అరుంధతి విద్యార్థులను అభినందించారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

– కమిషనర్‌కు ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ వినతి

విశాలాంధ్ర - గుంటూరు సిటీ: అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మహిళా శిశు సంక్షేమ శాఖ కమిషనర్ వేణుగోపాల రెడ్డిని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రతినిధుల బృందం గురువారం ఆయన ఛాంబర్‌లో కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్నఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని మే నెల అంతా అంగన్వాడి కేంద్రాలకు వేసవి సెలవులు ఇవ్వాలి. రాష్ట్రంలో ఉన్న మినీ అంగన్వాడీ టీచర్లందరినీ, వెంటనే మెయిన్ అంగన్వాడీ టీచర్లుగా జీవో ఇవ్వాలని, బాల సంజీవిని 2.0.0 వర్షన్‌లో లాబొక్షుల వివరాలకు సంబంధించి, సవరణలు చేయాలని కోరారు. మినీ అంగన్వాడి సెంటర్లకు సంబంధించి, మెయిన్ సెంటర్స్‌గా ప్రకటిస్తామని చెప్పారని, వెంటనే జీవో ఇష్యూ, మినీ టీచర్లకు కూడా వేసవి సెలవులు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం ఏపని నిర్దేశించినప్పటికీ, కొంత సమయం ఇచ్చి పని చేయించాలని కోరారు. ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లలిత, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎం.సారమ్మ, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మెంబర్, అరుణ మొదలగు వారు కలిశారు. కమిషనర్ స్పందిస్తూ ఒకటి తర్వాత ఒకటి సవరించే పనిలో ఉన్నామని, వీటన్నిటినీ వీలైనంత తొందరలో పరిష్కరిస్తామని, రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి కేంద్రాలకు సంబంధించిన స్టాక్ లిస్ట్, 5 వ తేదీ లోపల చేరేటట్లు, ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నామని కమిషనర్ తెలియజేశారు.

హసన్ భాషా భవిష్యత్‌లో మరిన్ని పదవులు ఆకాంక్షించాలి

విశాలాంధ్ర - గుంటూరు వైద్యం : హజ్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన జనాబ్ హసన్ భాషాను టీడీపీ రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్.లాల్ వజీర్, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్య దర్శి, గుంటూరు మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ షేక్.చిన్న బాజీ, అర్బన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ షేక్.ఖాదర్ బుడేలు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు హసన్ భాషాకు పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. లాల్ వజీర్ మాట్లాడుతూ హసన్ భాషా 2014-19లో గుంటూరు జిల్లా మైనార్టీ కమిటీలో పనిచేసి నేడు హజ్ కమిటీ చైర్మన్ స్థాయికి గర్వకారణమని కొనియా డారు. ముస్లిం మైనారిటీలకు ఎటువంటి సమస్యలు ఉన్నా వారి సమ స్యల పరిష్కారం దిశగా పని చేస్తారని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. భవి ష్యత్ లో హసన్ భాషా మరిన్ని పదవులు అలంకరించాలని ఆయన ఆకాంక్షించారు.

సుప్రీంకోర్టు తీర్పును జనచైతన్య వేదిక స్వాగతిస్తుంది: లక్ష్మణరెడ్డి



విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మే 5వ తేదీ వరకు వక్ఫ్ సవరణ బిల్లును అమలు చేయవద్దని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కెవి విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నట్లు జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజ్యాంగం పేర్కొన్న లౌకికవాదాన్ని ఈ తీర్పు రక్షిస్తుందని, అధికార పార్టీలకు కీలు బొమ్మలుగా మారిన అధికార యంత్రాంగం చేతుల్లో వక్ఫ్ ఆస్తులు పెట్టడం దారుణమని ఆవేదన వ్యక్తంచేశారు. వక్ఫ్ బోర్డుల్లో కేంద్రంలో గానీ, రాష్ట్రంలో గానీ నూతన నియామకాలను చేపట్టరాదని సుప్రీంకోర్టు పేర్కొనటం అభినందనీయమని కొనియాడారు. లోక్‌సభలో 56 ఓట్ల మెజారిటీతో రాజ్యసభలో 33 ఓట్ల మెజారిటీతో వక్ఫ్ సవరణ బిల్లును ఆమోదింప చేసుకొని కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ 5న రాష్ట్రపతి ఆమోదముద్ర పొంది త్వరలో వెంటనే అమల్లోకి తీసుకురావాలనే కేంద్ర ప్రభుత్వ ఆలోచనకు సుప్రీంకోర్టు తీర్పు చెంపపెట్టు అని వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి స్పష్టంచేశారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర - పెదకూరపాడు : మండలంలో అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన పేదలకు మంజూరైన సీఎంఆర్ చెక్కులను ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ గురువారం పంపిణీ చేశారు. 31 మందికి మందికి మంజూరైన రూ. 16,72,874 విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ సహాయనిధి ద్వారా సహాయాన్ని అందిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేద ప్రజలకు భరోసాగా నిలుస్తున్నారని చెప్పారు. ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు ఈ ఆర్థిక సహాయం కొంత ఊరట కలుగుతుందని , సహాయాన్ని పొందిన ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఆనందంగా సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కూటమి నేతలు మన్నె శ్రీనివాసరావు, కొండవీటి శ్రీనివాసరావు, మల్ల విష్ణు, తోక వెంకట్రావు, నందిగం ఆశీర్వాదం, భక్తులు శ్రీనివాసరావు, ముక్కుపాటి గిరిబాబు పాల్గొన్నారు

గంగా భగీరథ సగర సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



విశాలాంధ్ర - మంగళగిరి : మంగళగిరి నగరంలోని వెంకటేశ్వర థియేటర్ ఎదురుగా శ్రీ గంగా భగీరథ సగర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం టిడిపి గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు పందేటి సాంబశివరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల అభివృద్ధికి విశేషమైన కృషి చేస్తున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి, మంగళగిరి శాసన సభ్యులు నారా లోకేష్ స్ఫూర్తితో గంగా భగీరథ సగర సంఘం ఆధ్వర్యంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలతో చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు పందేటి సాంబశివరావు, నంగళం ప్రసాద్, కర్నాటి శివసత్యన్నారాయణ, విష్ణుమూర్తి, గండికోట రాజారావు, గండికోట వీరరాఘవులు, గండికోట అచ్చియ్య, పంచల శివన్నారాయణ, బేతపూడి మధుబాబు, నల్లమోలు నాగరాజు, దుంపల సోములు, నంద్యాల గోపాలం పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య సిబ్బంది ఆందోళన

విశాలాంధ్ర - పొన్నూరు : పొన్నూరు మండల పరిధిలోని మన్నవ ఆరోగ్య కేంద్రం, కాకుమాను మండలం పాండ్రపాడు ఆరోగ్య కేంద్ర ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య సిబ్బంది గురువారం నిరసన చేపట్టారు. ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద బైటాయించి ప్లకా ర్డులు ప్రదర్శిస్తూ ఆందోళన చేపట్టారు. దీర్ఘకాలంగా ఉన్న ఆయుష్మాన్ భారత్ నిబంధనల ప్రకారం సిహెచ్ఓలను వెం టనే క్రమబద్ధీకరించి, పెండింగ్ ఇన్సెంటివ్ వెంటనే విడుదల చేయాలని, ట్రాన్స్ఫర్ పాలసీ వెంటనే సిహెచ్ఓలకు కల్పించాలని నినాదాలు చేశారు. ఎఫ్ఆర్ఎస్ నుండి సిహెచ్ఓలకు మినహాయింపు కల్పించాలన్నారు. గిరిజన ప్రాంతాలలో చేస్తున్న సిహెచ్ఓలకు ప్రత్యేక రాయితీలు ఇవ్వాలని, ఎన్‌హెచ్ఎం ఉద్యోగులతో సమానంగా 23 శాతం సవరణ చేయాలని నినాదాలు చేశారు. ఈపీఎఫ్ఓ పునరుద్ధించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డాక్టర్ సుచరిత మాట్లాడుతూ ఈ నెల 19వ తేదీన ఆయుష్మాన్ భారత్ సిబ్బంది జిల్లా డీఎంహెచ్ఓలో కార్యాలయం వద్ద నిరసన చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. 21న పోస్టుకార్డు ద్వారా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, మంత్రులకు నిరసన తెలియజేస్తామని తెలిపారు. సమస్యలు పరిష్కరించేంత వరకు ఉద్యమం చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య సిబ్బంది దీక్షిత, శ్రావణి, పుష్ప, అనిత, ప్రత్యూష, శ్రీలత, జ్యోతి పాల్గొన్నారు.

బాలల సమ్మర్ క్యాంప్ బ్రోచర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - తాడేపల్లి : మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం ఆధ్వర్యంలోవేసవి సెలవుల్లో బాలబాలికలకు ఏడు రోజులు పాటు (నాలుగో తరగతి నుండి 9వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు) తాడేపల్లి గుడ్ న్యూస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో బాలల సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు గుడ్ న్యూస్ హైస్కూల్ ప్రిన్సిపల్ జె.ఆరోగ్య దాస్, ఏంటీఎంసీ బాలోత్సవం కోశాధికారి గాది సుబ్బారెడ్డి తెలిపారు. గురువారం గుడ్ న్యూస్ హైస్కూల్లో ఇందుకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమ్మర్ క్యాంపులో వెస్ట్రన్ డాన్స్, జానపద నృత్యాలు, కోలాటాలపై శిక్షణ ఉంటుందని చెప్పారు. వేసవి సెలవుల్లో పిల్లలకు ఎటువంటి వ్యాపకం లేకపోతే సెల్‌ఫోన్, టీవీ ఇతర అలవాట్ల గురిఅయ్యే అవకాశం ఉందని తెలిపారు. పిల్లలకు సరైన మార్గదర్శకం వహించటం మన బాధ్యతగా స్వీకరించాలని సూచించారు. అందులో భాగంగానే విద్యార్థినీ విద్యార్థుల్లో సృజనాత్మకత, టీం వర్క్ వ్యాయామం, మేధోశక్తి, క్రమశిక్షణ మొదలైన నైపుణ్యాలు పెంచడానికి సమ్మర్ క్యాంపు ఉపయోగపడుతుందని ఆకాంక్షించారు. తాడేపల్లిలో చదివే ఏ పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులైన ఇందులో పాల్గొనవచ్చని చెప్పారు. రిజిస్ట్రేషన్ ఫీజు వంద రూపాయలు చెల్లించాలని కోరారు. వివరాలకు 8106299498, 9866029486 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడ్ న్యూస్ హైస్కూల్ పిటి అజయ్ కుమార్, బాలోత్సవం ప్రతినిధి బిట్ర రామారావు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పోషణ పక్వాడాపై అవగాహన

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : నగరంలోని కొత్తపేట అంగన్వాడీ కేంద్రంలో గుంటూరు సమగ్ర శిశు అభివృద్ధి పథకం ప్రాజెక్ట్ కింద తూర్పు 5 సెక్టార్ పరిధిలోని 28 అంగన్వాడీ కేంద్రాల ఉపాధ్యాయులు, తల్లులతో 7వ పోషణ పక్వాడా అవగాహన కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ అధికారులు డి.సత్యశివ ప్రసాద్, సీహెచ్. కోటేశ్వరరావు, అంగన్వాడీ కార్యకర్తలు, మహిళల అవగాహనకు పోషణ పక్వాడా పోస్టర్లను ప్రదర్శించారు. జిల్లా నోడల్ ఆఫీసర్ టి.శ్రీవాణి పాల్గొని శిశువుల సమగ్ర ఆరోగ్యం, అభివృద్ధిలో పౌష్టికాహారం ప్రాముఖ్యతను వివరించారు. అదేవిధంగా వివిధ ఆహారాలలో ఉండే పౌష్టిక విలువల వివరాలు, ఆరోగ్య రక్షణ నియమాలు, యోగ పద్ధతులు ఆమె వివరించారు. పోషణ పక్వాడా సందర్భంగా వివిధ అంగన్వాడీలలో ఇలాంటి అవగాహన సదస్సులను 22వ తేదీ వరకు నిర్వహిస్తామని శ్రీవాణి తెలిపారు. కార్యక్రమంలో సీడీపీఓ టి.కృష్ణవేణి, సెక్టర్ సూపర్ వైజర్ శ్యామల తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఆహ్వాన నాటిక పోటీలు

విశాలాంధ్ర - పెదనందిపాడు : మండల పరిధిలోని వరగాని గ్రామంలో నేటి నుండి 20వ తారీకు వరకు లావు వెంకటేశ్వర్లు, కల్లూరి నాగేశ్వరరావు కళా పరిషత్తు ఆధ్వర్యంలో ఆహ్వాన నాటక పోటీలు నిర్వహించనున్నట్లు పరిషత్ అధ్యక్షులు పోపూరి నాగేశ్వరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నాటిక పోటీలు ప్రతిరోజు రాత్రి 9 గంటలకు ప్రారంభించి రోజుకి మూడు నాటికలు చొప్పున ప్రదర్శించటం జరుగుతుందని, కళాభిమానులందరూ వీక్షించి ఆనందించవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

మాచవరంలో అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలో మాచవరం గ్రామంలో గురువారం అవగాహన ర్యాలీ జరిగింది. ఆ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలగా ఉన్నతీకరణ చెందుతుందని కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఇఓ డి.బ్రహ్మేశ్వరరావు మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం నుండి ఈ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలగా ఉన్నతీకరణ చెందుతుందని, తల్లిదండ్రులు తమ 6 నుండి 9వ తరగతి వరకు చదువుచున్న పిల్లలను స్కూల్ లో చేర్పాలని అన్నారు. ఈ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని అన్నారు. 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు అడ్మిషన్లు జరుగుతున్నాయని అన్నారు. పిల్లలను స్కూల్ లో చేర్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు రవినాయక్, ప్రధానోపాధ్యాయులు వి.నాగరాజు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ అబ్రహం, గ్రామ పెద్దలు యాంపాటి కోటిరెడ్డి, బొబ్బిలి కోటిరెడ్డి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ పై హర్షం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: దళితుల్లో సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించేందుకు వీలుగా ఎస్సీ రిజర్వేషన్ అమలు కోసం ఆర్డినెన్స్ తీసుకోరావడం హర్షణీయమని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అడపా మోహన్‌మాదిగ అన్నారు.గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని ఆచరణలో చూపి మాదిగ జాతి సంక్షేమం కోసం పాటుపడ్డారని చెప్పారు. మొదటి కమిటీ వేసినప్పటి నుంచి సుప్రీంకోర్టు తీర్పు వచ్చేవరకు, ఇప్పుడు వర్గీకరణ అమలు చేసే వరకు చంద్రబాబు ఒకే మాటపై నిలిచారని గుర్తు చేశారు. ఇందువల్ల ఎస్సీల్లోని అన్ని ఉప కులాలకు మేలు జరిగేలా సమాన అవకాశాలు ఏర్పడతాయని వెల్లడించారు. సీఎం చంద్రబాబు చొరవతో దళితులు అగ్రపథాన నిలిచారని,. దళిత వాడల్లో సంపద సృష్టి జరుగుతుందని వివరించారు. సీఎం చంద్రబాబు నాయుడు అసమానతలపై ఇంకా పోరాటం చేస్తూ, సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్నారని స్పష్టం చేశారు.

పట్టణ తాపీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పులిహార పొంగలి పంపిణీ

విశాలాంధ్ర - మాచర్ల : శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మో త్సవాల సందర్భంగా గురువారం జరిగిన రథోత్సవానికి వచ్చిన భక్తు లకు పట్టణ తాపీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు చెన్నయ్య ఆధ్వ ర్యంలో పులిహార పొంగలి పంపిణీ చేశారు. సందర్భం గా చెన్నయ్య మాట్లాడుతూ ప్రతి ఏడాది మాదిరిగానే ఈ సంవత్సరం కూడా కార్య క్రమాన్ని నిర్వహించినట్టు తెలిపారు. కార్యక్రమంలో నాగేశ్వరరావు, మిద్దె పోగు బాబురావు, బత్తుల వెంకటస్వామి, బత్తుల కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, విష్ణుములకల అప్పారావు, ఎస్ఎండీ భాషా మేస్త్రి, పగడాల సుధాకర్, మహంకాళి కొండలు, ఉప్పుతోళ్ల అంజి, రామదాసు, తిమ్మరాజు, దాసి శ్రీను, పుల్లారావు, షేక్ మౌలాలి, ఉప్పు చిన్న దుర్గారావు పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీసు

నా క్లయింటు మీర్ నూర్జహాన్, W/o. ఇక్బాల్ హుస్సేన్, R/o డోర్ నెం.4-28, రాజా హుస్సేన్ బజార్, వినుకొండ టౌన్, పల్నాడు జిల్లా అను వారి నుండి తగు సమాచారం పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా క్లయింటు వినుకొండ గ్రామ సర్వే నం.390/1A1 నందు 75.0 చదరపు గజములు RCC డాబా ఇంటి యొక్క లింక్ దస్తావేజు వినుకొండ సబ్-రిజిస్ట్రార్ నం.1935/1970 తేది. 20-11-1970 ను ఈపూరులో వారి బంధువుల ఇంటికి వెళ్లి వచ్చు క్రమములో ఈపూరు బస్ స్టాప్ వద్ద ది.15-03-2025న పోగొట్టుకోవడమైనది, నా క్లయింటు సదరు దస్తావేజును ఎంత వెతికినను దొరికియుండలేదు, నా క్లయింటు ఏదైనా బ్యాంకు నుండి లోన్ పొందుటకు సదరు పై చెప్పిన దస్తావేజు అవసరం అయిఉన్నవి, కావున ఈ పబ్లిక్ నోటీసు ద్వారా యావన్మందికి తెలియజేయునది ఏమనగా సదరు పై చెప్పబడిన విక్రయ దస్తావేజు నం.1935/1970 తేది. 20-11-1970 ఎవరికైన దొరికిన యెడల ఈ క్రింది చిరునామాకు సంప్రదించ ఇవ్వవలసిందిగా కోరడమైనది.

సయ్యద్ మహమ్మద్ ఖాసీమ్
అడ్వొకేట్, కొత్తపేట, వినుకొండ.
సెల్:9030214799.

మన భావాలను, వ్యక్తిత్వాలను ప్రతిబింబించే మాధ్యమం 'మన స్వరం'

- నేటి ఆధునిక జీవనశైలియే
గొంతు సమస్యలకు కారణాలు

విశాలాంధ్ర - గుంటూరు వైద్యం : మన భావాలను, వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించే మాధ్యమం మన స్వరం. అయితే జీవనశైలి, అలవాట్లు, వృత్తిపరమైన ఒత్తిడులు వల్ల గొంతు సమస్యలు అధికమవుతున్నాయి. ఈ నేపథ్యంలో డబ్ల్యూహెచ్ఓ (వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్)ప్రతి సంవత్సరం ఏప్రిల్ 16న 'ప్రపంచ వాయిస్ దినోత్సవాన్ని నిర్వహిస్తుంది. వాయిస్ దినోత్సవాన్ని నిర్వహించడమే కాకుండా గొంతు సమస్యలపై అవగాహన పెంచేందుకు ఏప్రిల్ 16వ తేదీన ప్రపంచ వాయిస్ దినోత్సవాన్ని నిర్వహిస్తుంది.

ప్రపంచ వాయిస్ దినోత్సవ చరిత్ర : ప్రపంచ వాయిస్ డే (డబ్ల్యువీడీ)అధికారిక వెబ్‌సైట్ ప్రకారం బ్రెజిల్‌లోని వాయిస్ కేర్ నిపుణుల బృందం ఈ వేడుకలను ప్రారంభించింది. 1996, ఏప్రిల్-16న డాక్టర్ నెడియో స్టెఫిన్ అధ్యక్షతన ఉన్న బ్రెజిలియన్ సొసైటీ ఆఫ్ లారింగాలజీ అండ్ వాయిస్ ఏప్రిల్ 16 రోజును బ్రెజిలియన్ డేగా ప్రకటించింది. యునైటెడ్ స్టేట్స్‌లో అమెరికన్ అకాడమీ ఆఫ్ ఓటోలారింజాలజీ హెచ్ అండ్ నెక్ సర్జరీ 2002లో అధికారికంగా ఈ దినోత్సవాన్ని గుర్తించింది. ఆ సంవత్సరం నుంచి ఈ కార్యక్రమానికి 'వరల్డ్ వాయిస్ డే'అనే పేరు వచ్చింది.

స్వర సమస్యలకు గల ప్రధాన కారణాలు : స్పీచ్ థెరపిస్టులు సూచిస్తున్నట్లుగా గట్టిగా లేదా ఎక్కువ సేపు మాట్లాడడం, పొగ తాగడం, సరైన నీటి సేవన లేకపోవడం, మితిమీరిన ఆహారం తీసుకోవడం వంటి కారణాలు గొంతుపై ప్రభావం చూపుతాయి. ఉపాధ్యాయులు, గాయకులు, కాల్ సెంటర్ ఉద్యోగులు, వీధి వ్యాపారులు, మిమిక్రి కళాకారులు, టీవీ యాంకర్లు వంటి వృత్తుల్లో ఉండేవారు ఎక్కువగా స్వరాన్ని ఉపయోగించాల్సి రావడంతో వీరికి ఇలాంటి సమస్యలు సాధారణమవుతున్నాయి.

- తీసుకోవాల్సిన జాగ్రత్తలు : గొంతును అవసరమైనప్పుడే ఉపయోగించాలి. తరచూ నీటిని సేవించాలి. పొగ తాగడం పూర్తిగా మానాలి. ప్రతిరోజూ కొంత సమయం మౌనంగా గడపాలి. మసాలా పదార్థాలు, అజీరక ఆహారం తగ్గించాలి. ఇటువంటి జాగ్రత్తలు తీసుకోవటం వలన స్వర సంబంధిత సమస్యలు దరిచేరవు.

- చికిత్సా విధానాలు : తీవ్రతరమైన సమస్యలకైతే స్పీచ్ మరియు వాయిస్ థెరపీ ద్వారా విశేషంగా ఉపశమనం పొందవచ్చు. శాస్త్రీయంగా రూపొందించిన థెరపీ టెక్నిక్స్‌తో శబ్ద నాణ్యత, స్వరం యొక్క సామర్థ్యం మెరుగవుతుంది. స్వర సంబంధిత చికిత్సకు గుంటూరులోని పాజిటివ్ రిహబ్ సెంటర్ బ్రాండ్ అంబాసిడర్. గుంటూరులోని పాజిటివ్ రిహబ్ సెంటర్‌లో అనుభవజ్ఞులైన వాయిస్ ప్రొఫెషనల్స్‌తో వ్యక్తిగత అవసరాలకు తగిన విధంగా వైద్య పద్ధతులు అందుబాటులో ఉన్నాయి. వాయిస్ శిక్షణ ద్వారా పేషెంట్‌కి తగిన వ్యాయామాలు, థెరపీ పద్ధతులు అందిస్తూ గొంతు ఆరోగ్యాన్ని పునరుద్ధరించడంలో ఈ కేంద్రం ప్రముఖ పాత్ర పోషిస్తోంది.

- స్వర సమస్యలను తేలిగ్గా తీసుకోవద్దు : ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనల ప్రకారం మూడు వారాలకు మించి బొంగురు గొంతు ఉంటే క్యాన్సర్‌గా అనుమానించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకోవాల్సి ఉంటుంది. 50 నుంచి 60 శాతం స్వర సమస్యలను వాయిస్ థెరపీ ద్వారా నయం చేసే వీలుంటుంది. స్వర సమస్యలు రాకుండా ఉండాలంటే పెద్దగా అరవటం, గట్టిగా కేకలు వేయటం చేయకూడదు. మాటిమాటికీ గొంతు సవరించుకునే అలవాటు మానుకోవాలి. ధూమపానం, మద్యపానం, కాఫీలకు దూరంగా ఉండి నీరు ఎక్కువ మోతాదులో తీసుకుంటే స్వర సమస్యలు దరి చేరవు.

గొంతు ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాలి : డాక్టర్ సుజిత చేబ్రోలు, స్పీచ్ లాంగ్వేజ్ పెథాలజిస్ట్

మానవునికి దేవుడిచ్చిన వరం స్వరం. విభిన్న రీతుల్లో స్వరాలు పలికించే శక్తి సమస్త జీవరాశుల్లో ఒక్క మానవునికే ఉంది. మానవుల్లో స్వరపేటిక కేవలం మాటకే కాదు. విచా రం, సంతోషం, కోపం తదితర భావోద్వేగాలను పలికించడంలోనూ ప్రముఖ పాత్ర పోషిస్తుంది. గాయకులు, రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, ఉపాధ్యాయులు, టీవీ, సినీ ఆర్టిస్టులు, డబ్బింగ్ ఆర్టిస్టులు స్వరంపైనే ఆధారపడి జీవిస్తుంటారు. స్వరం వీరి భవిష్యత్తును కూడా నిర్దేశిస్తుంది. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తమ గొంతు ఆరోగ్యం పట్ల అవగాహన పెంచుకోవాలి. సరైన జాగ్రత్తలు, సమయానికి చికిత్సతో గొంతు సమస్యలను అధిగమించి, ఆరోగ్యకరమైన వాణిని కొనసాగించవచ్చు.

పబ్లిక్ నోటీసు

నా క్లయింటు పేటేటి కమల, భర్త పేటేటి వెంకట చంద్రశేఖర్, R/o డోర్.నెం. 6-128రు నియర్ రైసుమిల్, కాజా గ్రామం, మంగళగిరి మండలం, గుంటూరు జిల్లా, అను వారి నుండి తగు సమాచారం పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా...

నా క్లయింటు వెంకటపురం గ్రామం, ఏలూరు నాన్ మున్సిపల్ ఏరియా, ఏలూరు మండలం, పశ్చిమగోదావరి జిల్లా, వెంకటపురం రెవిన్యూ గ్రామ పరిధిలోని వారి ఖాళీ నివేశన స్థలం యొక్క ఒరిజినల్ లింకు దఖలు దస్తావేజు ఏలూరు సబ్-రిజిస్ట్రార్ నం. నెం. 5520/1997, ది. 28-08-1997న ఎస్ఆర్ఓ ఏలూరు నందు రిజిష్టర్ అయినది. ది. 02-04-2025 జిరాక్స్ తీసుకొను నిమిత్తం ఇంటి వద్ద నుంచి కాజా సెంటర్‌కి వెళ్ళుచుండగా దారిలో ఆగినచుకొనగా కాజ లోనే లింక్ డాక్యుమెంట్ పోగొట్టుకోవడమైనది. నా క్లయింటు సదరు దఖలు దస్తావేజులను ఎంత వెతికినను దొరికియుండ లేదు, కావున ఈ పబ్లిక్ నోటీసు ద్వారా యావన్మందికి తెలియజేయునది ఏమనగా సదరు పై చెప్పబడిన దఖలు దస్తావేజు నెం. 5520/1997, ది. 28-08-1997 ఎవరికైన దొరికిన యెడల ఈ క్రింది చిరునామాకు సంప్రదించి ఇవ్వవలసినది కోరడమైనది.

బుల్లా చందు, B.Tech, B.L.,
బుల్లా రమేషుబాబు, B.A., L.L.B
అడ్వకేట్ & నోటరీ
గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, డోర్.నెం. 5-517, రాజీవ్ సెంటర్, మంగళగిరి, గుంటూరు జిల్లా
సెల్ : 93940 76578

నట భూషణుడుకి ప్రభుత్వ పురస్కారం

విశాలాంధ్ర - తాడేపల్లి : తెలుగు నాటకరంగ దినోత్సవాన్ని పురస్కరిం చుకుని కళా రంగ ప్రముఖులకు రాష్ట్ర ప్రభుత్వం అందించే కందుకూరి విశిష్ట పుర స్కారాన్ని గుంటూరు జిల్లా నుండి ఉండవల్లి గ్రామానికి చెందిన గాదె నాగభూషణం అందుకున్నారు. ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో విజయవాడలోని తుమ్మలపల్లి కళా క్షేత్రంలో జరిగిన తెలుగు నాటక రంగ దినోత్సవ వేడుక లో భాగంగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, నాటక అకా డమి చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, ప్రముఖ సినీరచయిత బుర్రాసాయి మాధవ్ చేతుల మీదుగా గాదె నాగభూషణం కందుకూరి విశిష్ట పురస్కారాన్ని అందు కున్నారు. 1998 జనవరి 14న ఉండవల్లి రామాలయంలో 'పద్మవ్యూహం' నాటికలో ఇంటి యజమాని పాత్రలో నటించటం ద్వారా గాదె నాగభూషణం రంగస్థల ప్రస్థానం ప్రారంభమయ్యింది. అప్పటి నుండి వీధి నాటికలు, పౌరా ణిక, సాంఘీక నాటిక, నాటకాలు, సినిమాలు, షార్ట్ ఫిల్మ్స్ ఇలా కళారం గంలో నటుడుగా, రచయితగా, దర్శకునిగా గాదె నాగభూషణం ఎన్నో అవార్డు లు, రివార్డులు పొంది తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు.

ఎస్టీయూ పట్టణ మహిళా కన్వీనర్ కుమారి టీచర్‌కు స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి

విశాలాంధ్ర - చిలకలూరిపేట : పట్టణంలోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు, ఎస్టీయూ పట్టణ మహిళా కన్వీనర్ కు తరక కుమారి స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి లభించింది. 2010 నవంబర్ 8న సెకండ్‌గ్రేడ్ టీచర్‌గా మున్సిపల్ బాలికల పాఠశా లలో చేరిన ఆమె శారదా, రజక కాలనీ, నెహ్రూ నగర్, మర్రి చెన్నారెడ్డి, రాగన్నపాలెం పాఠశాలల్లో పనిచేశారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో తెలుగు స్కూల్ అసిస్టెంట్లకు లభించిన పదోన్నతుల్లో భాగంగా ఆమెకు ప్రమోషన్ లభించింది. సెకండరీ గ్రేడ్ టీచర్‌గా పనిచేస్తున్న పుడే ఆమె ఇంగ్లీషు రైమ్స్ లో సీడీ తయారు చేసి విద్యార్థులకు నేర్పటం ద్వారా రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందారు. లోకల్ క్లాస్ రూమ్ యూట్యూబ్ ఛానల్ ఏర్పాటు చేసి పాటలు, పద్యాలు, నాటకాల రూపంలో విద్యార్థులకు సులువుగా బోధించటం వంటి కార్యక్రమాలు నిర్వహించిన ఆమెకు స్కూల్ అసిస్టెంట్ పదోన్నతి లభించటం పట్ల ఉపాధ్యాయ సంఘం చిలకలూరిపేట పట్టణ అధ్యక్షులు మేకల కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి వద్దాణం జయప్రకాష్, జిల్లా కార్యదర్శి వినుకొండ అక్కయ్య, రాష్ట్ర డైరీ కన్వీనర్ పోటు శ్రీనివాసరావు అభినందనలు తెలిపారు.

రేపు ఈ-చెక్ స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం

విశాలాంధ్ర - పొన్నూరు : పొన్నూరు మున్సిపల్ కార్యాలయంలో ఈబి చెక్ (ఎలక్ట్రానిక్ పర్దాలు) సేకరించుటకు ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేసి నట్లు మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్ బాబు గురువారం కార్యాల యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రవేటు సంస్థలలోని ఎలక్ట్రానిక్ వ్యర్థలను మున్సిపల్ సిబ్బంది అందించాలని లేదా మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ-వేస్ట్ కౌంటర్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల లోపు అందజేయాలన్నారు.

బాలికపై అత్యాచార యత్నం: పోక్సో కేసు నమోదు

విశాలాంధ్ర - తాడికొండ : ఒంటరిగా ఉన్న మైనర్ బాలికపై అత్యాచార యత్నానికి ప్రయత్నించిన యువకునిపై పోక్సో కేసు నమోదు చేసిన సంఘ టన. తాడికొండ ఎస్.ఐ ఎం.జోజి తెలిపిన వివరాల ప్రకారం తాడికొండ గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలిక ఇంట్లో ఒంటరిగా ఉంది. ఇదే అదునుగా భావించిన అదే గ్రామానికి చెందిన కె.శ్రీకాంత్ మంచినీళ్లు కావాలని అడిగి బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించి, బాలికపై అత్యాచారయత్నానికి ప్రయత్నిం చాడు. ఈ మేరకు బాలిక బుధవారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. నిందితుడు శ్రీకాంత్‌పై కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్సై గురువారం తెలిపారు.

ఈ-వేస్ట్ సేకరణపై ప్రత్యేక కార్యక్రమాలు : కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ నెల 19న స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్రలో భాగంగా ఈ-వేస్ట్ సేకరణపై ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. గురు వారం నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్ లో నగరంలో జిఎంసి తీసుకుంటున్న చర్యలు, ప్రజల సహకారం, భాగస్వామ్యంపై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమి షనర్ మాట్లాడుతూ ప్రతి నెలా 3వ శనివారం ప్రత్యే క అంశాల ప్రాతిపదిన చేపట్టే స్వర్ణాంధ్ర-స్వచ్ఛాం ధ్రలో భాగంగా ఈ శనివారం ఈ-వేస్ట్ నిర్వహణపై చేపట్టనున్నామని తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలో ఈ-వేస్ట్ సేకరణకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేస్తామని, ఈ-వేస్ట్ అందించే ప్రజలు తప్పనిసరిగా రశీదు పొందాలని సూచిం చారు. సిఆర్డీపీ చేప ట్టిన ఇన్నర్ రింగ్ రోడ్ ఫేజ్-3 విస్త రణ పనుల్లో భాగంగా స్వర్ణభారతి నగర్‌లో ప్రభా వితమయ్యే ఆక్రమణ దారుల్లో అర్హులకు ప్రభు త్వం నుండి ఇప్పటికే ఇంటి పట్టాలు అందాయని, అన ర్హులకు అందవ్వని తెలిపారు. విస్తరణలో నష్టం జరిగే ఇళ్లకు చట్ట ప్రకారం నష్ట పరిహారం అందిస్తా మన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆస్తి పన్ను బకాయిలు ఏక మొత్తంగా చెల్లిస్తే వడ్డీపై 50 శాతం రాయితీ, ఈ ఏడాది పన్ను అంతా ఒకేసారి చెల్లిస్తే మొత్తం పన్నుపై 5 శాతం రాయితీ గడువు ఈ నెలాఖరు వరకే ఉన్నందున నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనధికార లే అవుట్స్ ని ఉపేక్షించబోమని, ఇప్పటికే కొన్ని తొలగిం చామని, తిరిగి కొందరు ఏర్పాటు చేస్తున్నారని, అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసు కుంటామని స్పష్టం చేశారు. వీధి కుక్కలకు కుటుం బ నియంత్రణ ఆపరేషన్లను సోమవారం నుండి పునః ప్రారంభంకు చర్యలు తీసుకుంటామని, సుప్రీం కోర్ట్ మార్గదర్శకాల మేరకు తగిన జాగ్రత్త లతో ఆపరేషన్లు జరిగేలా చూస్తామన్నారు. గుం టూరు నగరపాలక సంస్థ ప్రజా ప్రతినిధులు, ప్రజలు భాగస్వామ్యంతో మరింత అభివృద్ధి పథం లో క్లీన్, గ్రీన్ గుంటూరుగా అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు.

గురుకులాల్లో విద్యా ప్రమాణాలు పెంచండి : చీఫ్ విప్ జీవి

విశాలాంధ్ర - వినుకొండ : ప్రభుత్వ గురుకుల పాఠ శాలలు, కేజీబీవీ విద్యాలయాలు, మోడల్ స్కూల్స్‌లలో విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపరచాలని ప్రభు త్వ చీఫ్ విప్‌జీవి ఆంజనేయులు అన్నారు. వినుకొండ కార్యాలయంలో గురువారం కేజీబీవీ, మోడల్స్ స్కూల్, రెసిడెన్షియల్ స్కూల్స్, కాలేజీల ప్రిన్సిపాల్‌లతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ ఏడాది ఇంటర్మీడియట్ ఫలితాల్లో 1000కి 970 మార్కులు సాధించిన చీకటి గల పాలెం మోడల్ స్కూల్ విద్యార్థి పమ్మి కీర్తనను జీవి ఆంజనేయులు అభినందించారు. చంద్రబాబు నాయకత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని, మంత్రి లోకేష్ ఆశయాల ప్రకారం విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండి విలువలతో కూడిన విద్యను అందించాలని జీవి అన్నారు.

సంఘ పురోభివృద్ధికి కృషి చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక ఎన్జీఓ రిక్రియేషన్ హాలులో గుంటూరు నగర శాఖ ఏపీ ఎన్జీఓ కార్యవర్గ సమావే శం గురువారం జరిగింది. ఈ సమావే శానికి నగర్ శాఖ అధ్యక్షులు సూర్య అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు పాల్గొని ప్రసంగించారు. ఏపీ ఎన్ జీఓ నాయకులు కలిసికట్టుగా ఉండి సంఘ పురోభివృద్ధికి కృషి చేయాలని కోరారు. రాష్ట్ర సంఘ అధ్యక్షులు నాగూర్ షరీఫ్ మాట్లాడుతూ ఎన్జీఓ సమా చారం పత్రికకు ఉద్యోగులందరినీ చందాదారులుగా చేర్చాలని కోరారు. సహా ధ్యక్షులుగా బి.సాంబశివరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్.రామకృష్ణ, ట్రెజర ర్‌గా జీ.వి కోటేశ్వరరావు, జాయింట్ సెక్రటరీగా ఎం.సురేష్, వైస్ ప్రెసిడెంట్ షేక్.ఫయాజ్ అహ్మద్, కో-ఆప్షన్ ద్వారా ఎన్నికయ్యారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావును, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగూర్ షరీఫ్‌ను ఘనంగా సత్కరించారు

పీఎఫ్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి

విశాలాంధ్ర - గుంటూరు కలెక్టరేట్: గుంటూరులోని పీఎఫ్ కార్యాలయంలో భవిష్య తనిధి పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు జరిగాయి. ఏసీసీ వీరభద్ర స్వామి, రిటైర్డ్ ఏసీసీ పీడీఎల్ఎన్ ప్రసాద్, రీజినల్ కమిషనర్ ప్రభుదత్త పుష్టిలు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీఎఫ్ విశ్రాంత ఉద్యోగస్తుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఏజే హుస్సేన్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రధాన కార్యదర్శి నాగరాజు, దుర్గా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ లబ్ది కోసం వైసీపీ అసత్యప్రచారాలు : ఎమ్మెల్యే మాధవి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: తిరుమలలో ఆవుల మృతిని రాజకీయ లబ్ది కోసం వాడుకోవాలని ప్రయత్నించిన నీచపు పార్టీ వైసీపీ అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.... వైసీపీ రోజు రోజుకి సమాజంలో కరోనా వైరస్ మాదిరిగా మారిపోయిందని, ప్రతి రోజు ఏదో అసత్య ప్రచారాలు చేసి ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నదని గళ్ళా మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి హయాంలో ఈవో జవహర్ రెడ్డి, అదనపు ఈవో ధర్మారెడ్డి మధ్య జరిగిన ఆధిపత్య పోరుతో గోశాల నిర్వహ ణను గాలికొదిలేశారని ఎమ్మెల్యే విమర్శించారు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్టకు భంగం కలిగించాలని ప్రయత్నించిన వారెవరైనా, దేవదేవుడి ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు.

అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలి

సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు

విశాలాంధ్ర - గుంటూరు సిటీ: రాజధాని పరిధిలో భారీగా నిర్మాణాలు, అభివృద్ధి కార్యక్ర మాలు జరుగనున్న దృష్ట్యా సంబంధిత శాఖల అధి కారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని జిల్లా ప్రత్యేక అధికారి, సీఆర్డీఏ కమిషనర్ కె. కన్న బాబు ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని మినీ శంకరన్ హాల్‌లో సీఆర్డీఏ కమిషనర్ కన్న బాబు, జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ, సంయుక్త కల క్టర్ ఏ. భార్గవ్ తేజ , నగరపాలక సంస్థ కమి షనర్ పులి శ్రీనివాసులతో కలసి సీఆర్డీఏ పరిధిలో నిర్మా ణాలపై సంబంధిత శాఖల అధికారులతో నిర్వ హించారు. ఈ సందర్భంగా సీఆర్డీఏ కమి షనర్ మాట్లాడుతూ రాష్ట్ర పరిపాలన కొలు వుదీరే సచివాలయం, విభాగాధిపతుల కార్యాలయాలు, ఇతర విభాగాలు పనుల పున:ప్రారంభం కానున్న దృష్ట్యా అధికారు లతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించా మన్నారు. సీఆర్డీఏ పరిధిలో చేపట్టనున్న నిర్మాణా లకు వచ్చే కార్మికులకు భద్రత ఏర్పాట్లు చేపట్టాలని, అసాంఘీక శక్తుల నుండి కార్మికులకు రక్షణ కల్పిం చే విధంగా పోలీసు శాఖ అధికారులు చర్య లు చేప ట్టాలన్నారు. నిర్మాణ రంగంలో ప్రమాదాలు జరుగ కుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాల న్నారు. అనుకోని సంఘటనలు జరిగినపుడు వైద్యులను, అంబులెన్స్, మందులు అందుబాటులో వుంచుకో వాలని వైద్యాధికారులకు సూచించారు. నిర్మాణ పనులకు కార్మికులు కుటుంబాలతో పనులకు వస్తారు కాబట్టి వారి కుటుంబాలలోని చదువుకునే పిల్లలను దగ్గరి లోని స్కూల్స్ లలో , పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని ఐసీడీఎస్ పీడీ , డిఇఓకి సూచించారు. నిర్మాణ రం గానికి సంబంధించి కాంట్రాక్టర్ల నియామకం ప్రభు త్వ నిబంధనల మేరకు చేపట్టాలని కార్మిక శాఖ అధికారులకు సూచించారు. ఫైర్ సేఫ్టీ నిబంధనల మేర భవన నిర్మాణాలు చేపట్టాలని అగ్నిమాపక శాఖ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ మాట్లాడుతూ భవన నిర్మాణం జరిగే ప్రదేశాలలో ప్రమాదాలు జరగ కుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. రాజధాని నిర్మా ణానికి బయటి ప్రాంతాల నుండి కార్మికులు అధిక సంఖ్యలో వస్తున్నందున లా అండ్ ఆర్డర్ చక్కగా చూడాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో ఖాజావలి, జెడ్ పీ సిఇఓ జ్యోతిబసు, డియం అండ్ హెచ్ ఓ డా.విజయలక్ష్మీ , డిఇఓ రేణుక , జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాస రెడ్డి , డిపిఓ నాగసాయి కుమార్ వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఒకేషనల్ విద్యలో రిషి సరికొత్త రికార్డులు

విశాలాంధ్ర-గుడివాడ : ఇటీవల విడుదలైన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ఒకేషనల్ విభాగంలో స్థానిక రిషి ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ర్యాంకులను సాధించి రికార్డులను తిరగరాసారని కళాశాల ప్రిన్సిపాల్ కె.శరత్‌బాబు అన్నారు. గురువారం స్థానిక కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో విద్యార్థులు సాధించిన ర్యాంకు వివరాలను తెలిపారు. సీనియర్ ఇంటర్ విభాగంలో ఎం.ఎల్.టి విభాగంలో కొడాలి ఆంజనేయప్రసాద్ 961/1000 మార్కులతో స్టేట్ 3వ ర్యాంకు, వై.వి.వి హేమలత 948/1000 మార్కులతో స్టేట్ 6వ ర్యాంకు సాధించినట్లు పేర్కొన్నారు. జూనియర్ ఇంటర్ ఎం.ఎల్.టి విభాగంలో వంజరపు హారిక 488/500 మార్కులతో స్టేట్ 4వ ర్యాంకు, వేముల చంద్రిక 480/500 మార్కులతో స్టేట్ 5వ ర్యాంకు, తంగెళంళమూడి కళ్యాణి 474/500 మార్కులతో స్టేట్ 6వ ర్యాంకు, వీరంకి కౌషిక్ అజయ్‌కుమార్ 472/500 మార్కులతో స్టేట్ 7వ ర్యాంకు, ఎం.పి.హెచ్.డబ్ల్యు(మహిళల) విభాగంలో లేళ్ళ షైనీ 473/500 మార్కులతో స్టేట్ 4వ ర్యాంకు, పంతగాని పెర్సీస్ 472/500 మార్కులతో స్టేట్ 5వ ర్యాంకు, గూడపాటి సురేఖ 471/500 మార్కులతో స్టేట్ 6వ ర్యాంకులు సాధించిన గుడివాడ చరిత్రలో ఒకే ఏడాది ఇన్ని స్టేట్ ర్యాంకులను సాధించారని పేర్కొన్నారు. ఈ నెల 14వ తేదీన మచిలీపట్నంలో రాష్ట్రమంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ డి.కె బాలాజీ, జిల్లా ఎస్.పి ఆర్.గంగాధరరావుల చేతుల మీదగా తమ కళాశాల విద్యార్థులు లేళ్ళ షైనీ, వేముల చంద్రికలు అవార్డులను అందుకున్నారని ప్రిన్సిపాల్ శరత్‌బాబు తెలిపారు. కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా గ్రామీణ విద్యార్థులతో రాష్ట్రస్థాయి ఫలితాలను సాధించడంలో విద్యార్థులు, అధ్యాపకుల కృషి ఎనలేనిదన్నారు. అధ్యాపకులు ఎం.లక్ష్మీ, కె.అనూష, ఎం.అశోక్‌కుమార్, శ్రీను, తల్లిదండ్రులు స్టేట్ ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు.

మైలవరం మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా పొనకళ్ళ నవ్యశ్రీబ్రహ్మయ్య

విశాలాంధ్ర- విజయవాడ లబ్బీపేట : జనసేన పార్టీలో కష్టపడిన వారికి పదవులు లభిస్తాయనీ ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను అన్నారు. విజయవాడ జనసేన పార్టీ జిల్లా క్యాంపు కార్యాలయంలో మైలవరం మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ గా నియమితులు అయ్యిన సందర్భంగా పొనకళ్ళ నవ్యశ్రీ, జనసేన మైలవరం మండల అధ్యక్షులు శీలం బ్రహ్మయ్యను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం సామినేని ఉదయభాను మాట్లాడుతూ మైలవరం మండల పరిధిలోని రైతులకు అన్ని విధాలుగా అండగా ఉండాలని సూచించారు. మండలంలో జనసేన నాయకులందరూ సమన్వయంగా పనిచేస్తూ పార్టీ బలోపేతా నికి కృషి చేయాలన్నారు. జనసేన మైలవరం మండల అధ్యక్షులు శీలం బ్రహ్మయ్య పార్టీ ఆవిర్భావం నుండి పని చేస్తూ మండలంలో పార్టీ బలోపేతానికి నిబద్ధతతో కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం జనసేన పార్టీ ఇన్చార్జి, రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల గాంధీ, మైలవరం జనసేన పార్టీ సీనియర్ నాయ కులు యారబోల్ల నాగేశ్వరరావు, రెడ్డిగూడెం మండలం అధ్యక్షుడు కాంతారావు, జి కొండూరు మండల అధ్యక్షులు వై ఎల్ నరసింహా రావు రావు, కొండపల్లి మున్సిపల్ పార్టీ అధ్యక్షులు చెరుకుమల్లి సురేష్, మైలవరం పట్టణ అధ్యక్షులు శ్రీనివాసరావు, జగ్గయ్యపేట జనసేన నాయకులు షౌకత్ అలీ, విజయవాడ జనసేన పార్టీ నాయ కులు డాక్టర్ కొండవీటి సంతోష్ కృష్ణ, పార్టీ నేతలు రాగాల నాని, మెరుగు నాగేశ్వర రావు, పడి శాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మారుతీనగర్ శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-విజయవాడ: మారుతీనగర్ శ్రీ చైతన్య విద్యార్థులు ఐఎన్‌టిఎస్ఒ పరీక్షలో ప్రతిభను కనుబరిచారు. మొదటి బహుమతి గెలిచిన 9వ తరగతి విద్యార్థులు జి. వెంకటసాయి, భావన, కామాక్షి, 5వ తరగతి విద్యార్థులు బి. సాయి, కార్తికేయలను ఎమ్మెల్యే గద్దె రామ్మోహనరావు సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం వారికి లెనోవా ట్యాబ్స్‌ను బహుమతులుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థలు ఈజీఎం మురళీకృష్ణ, ఆర్.ఐ.జె. రాజేష్, కో ఆర్డినేటర్ అశోక్, ప్రిన్సిపల్ సి.హెచ్. సుజన, డీన్ మీనాచారి, సి. బ్యాచ్ ఇన్‌చార్జ్ ఎన్. పవన్, కోటేశ్వరరావు, ప్రైమరీ ఇన్‌ఛార్జ్ రమాదేవి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

శాంతి ప్రదర్శన విజయవంతం చేయండి

విశాలాంధ్ర-చల్లపల్లి : ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో తొలి సోషలిస్టు సమాజ నిర్మాత వి.ఐ.లెనిన్ 155వ జయంతిని పురస్కరించుకుని విజయవాడ లెనిన్ సెంటరులో ఈనెల 22వ తేదీన జరిగే శాంతి ప్రదర్శనను విజయవంతం చేయాలని ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు సింగోతు నాగేంద్రరావు పిలుపునిచ్చారు. ఈమేరకు చల్లపల్లిలో శాంతిర్యాలీ, ప్రచార సభ కరపత్రాలను ఆవిష్కరించి విలేకర్లతో మాట్లాడారు. మధ్య భారత అడవుల్లో సాగుతున్న కగార్ దాడికి వ్యతిరేకంగా శాంతిని నెలకొల్పాలనీ, పాలస్తీనాలో జరుగుతున్న నరమేధం అంతం కావాలని కోరుతూ శాంతి ర్యాలీని నిర్వహించనున్నట్లు తెలిపారు. 1870లోనే ప్రపంచంలోని తొలి సోషలిస్ట్ విప్లవాన్ని విజయవంతం చేసిన మహోపాధ్యాయుడు లెనిన్ జన్మించారనీ, సామ్రాజ్యవాదమంటేనే యుద్ధమని విశ్లేషించి మొదటి ప్రపంచ యుద్ధంతో కోట్లాదిమందిని బలిగొంటున్న అధర్మయుద్ధాన్ని వ్యతిరేకించారని చెప్పారు. 1917లో సోషలిస్టు విప్లవాన్ని విజయవంతం చేసి శ్రమజీవుల పాలిట భూలోక స్వర్గాన్ని సృష్టించారనీ, తద్వారా యూరప్ ఖండం అంతటికీ గొప్ప విప్లవప్రేరణ అందించారన్నారు. ప్రభుత్వం విధ్వంసకరమైన రాజ్యాంత వ్యతిరేక దాడికి స్వస్తి పలికి శాంతి చర్చలకు సిద్ధం కావాలనీ, ఆదివాసీ ప్రజల రక్షణ నిజమైన అభివృద్ధి లక్ష్యంగా ముందుకు రావాలని కోరారు. సమావేశంలో ఈ కార్యక్రమంలో నందేటి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

పోషణ్ పక్వాడా అవగాహన

విశాలాంధ్ర-చల్లపల్లి : అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ్ పక్వాడా కార్యక్రమం లో భాగంగా బాలింతలు, గర్భిణీలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తు న్నారు. చల్లపల్లి మండల ఐసీడీఎస్ సూపర్వైజర్లు ఆదిలక్ష్మి, విశ్రాంతమ్మల పర్యవేక్షణలో బుధవారం పలు అంగన్వాడీ కేంద్రాల్లో కార్యక్రమాలు జరిగాయి. లక్ష్మీపురం పంచాయతీ పరిధిలోని రామానగరం, శివరామదుర్గాపురం, నూకల వారిపాలెం, మాజేరు తదితర గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో అంగన్వాడీ కార్యకర్తలు సుజాత, లీలావతి,ధనలక్ష్మి, లక్ష్మి, వెంకటేశ్వరమ్మ, కామాక్షిదేవి, శివకుమారి, నాగరాజకుమారి, నాగజ్యోతి, ఉమామహేశ్వరి, బసవపూర్ణ, ఏఎన్ఎం సబిత తదితరులు పాల్గొన్నారు. గర్భవతి నిర్ధారణ నాటి నుంచి ప్రసవించిన రెండేళ్ల వరకూ 1000 రోజుల సంరక్షణ గురించి వివరించారు. పోషకాహర ఆవశ్యకతను బాలింతలు, గర్భిణీలకు తెలియచేశారు.

ఏఐబిఇఓ సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర-గుడివాడ : ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏఐబిఇఓ) వ్యవస్థాపకుడు కామ్రేడ్ హెచ్.ఎల్. పర్వానా 50వ వర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక భవిత కేంద్రం నందు పిల్లలకు పాడ్స్, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ రిటైర్డ్ ఎంప్లాయిస్ సుబ్బారావు, సీతారామా రావు, రమణ మూర్తి, దేవేంద్ర రావు, పి.వి.ఎస్. ప్రసాద్, భాస్కర రావు, నాగరాజు, బసవేశ్వర రావు, వెంకటరావు మొదలగువారు సిబ్బంది హెడమాస్టర్ ఎం. నీలామబరం, శ్రీమతి. షేక్ ఫాజిలా లు పాల్గొన్నారు.

గాయత్రినగర్ శ్రీ చైతన్యలో గ్రాడ్యుయేషన్ కార్యక్రమం

విశాలాంధ్ర-విజయవాడ: గాయత్రి నగర్ శ్రీ చైతన్యస్కూల్‌లో యు.కె.జి. నుంచి 1వ తరగతికి, 5వ తరగతి నుంచి 6వ తరగతిలోకి అడుగు పెడుతున్న విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల రీజనల్ ఇన్‌చార్జ్ రావి పద్మ విద్యార్థులను అభినందించారు. విశ్వవిద్యాలయ స్థాయిలో నిర్వహించే ఇలాంటి కార్యక్రమాలను పాఠశాల స్థాయిలోనే నిర్వహించడం సంతోషంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పాములపాటి అనురూప పడియాట్రీషన్, ఈజీఎం. మద్దినేని మురళికృష్ణ, ప్రిన్సిపల్ ఉప్పలపాటి రజిత, డీన్ రామకృష్ణ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

హాజరు ఎక్కువ ఉన్న విద్యార్థులకు తులాభారం

విశాలాంధ్ర-గంపలగూడెం : గంపలగూడెం మండలం పెనుగొలనులో 99వ అంగన్వాడి కేంద్రం చిన్నారులకు గురువారం షిరిడి సాయిబాబా సేవా కమిటీ ఆధ్వర్యంలో హాజరు ఎక్కువ ఉన్న ఇద్దరు చిన్నారులను తులాభారం వేశారు. బియ్యం, బెల్లం, కందిపప్పు,పుస్తకాల కిట్టు, కాయకూరలు బరువును బట్టి అందజేశారు. శ్రీ రంగనాయక స్వామి ఆలయ అర్చకులు తుమాటి యోగానందా చార్యులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా సాయిబాబా సేవా కమిటీ అధ్యక్షులు పూటుకూరు నారాయణరావు తులాభారం ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రిన్సిపాల్ వెదురు. వెంకటరెడ్డి, అంగన్వాడీ కార్యకర్తలు, చిన్నారులు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చాలి

విశాలాంధ్ర – దాచేపల్లి : పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చాలని ఉపాధ్యాయులు, అంగన్వాడీ కేంద్రాల కార్యకర్తలు తల్లిదండ్రులను కోరారు. ఈ మేరకు గురువారం తంగెడ ప్రధాన ప్రాథమిక పాఠశాల, గామాలపాడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగిరెడ్డి వెంకట్రామిరెడ్డి, రజినీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో వారంతా ఇంటింటికీ తిరిగి ముమ్మరంగా ప్రచారం చేశారు. తల్లిదండ్రులను కలిసి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చాలని కోరారు. ప్రైవేట్ కు ధీటుగా విద్యాబుద్ధులు నేర్పుతున్న ప్రభుత్వ పాఠశాలల్లో పైసా ఖర్చు లేకుండా పేర్లను నమోదు చేయించుకోవాలని పేర్కొన్నారు. బడి ఈడు కలిగిన ప్రతి బాలుడు, బాలికను చేర్చాలని విన్నవించారు. బడి మానేసిన విద్యార్థులను కూడా తిరిగి పాఠశాలలకు పంపాలని కోరారు.

వైభవంగా షిరిడీ సాయి ఆలయ వార్షికోత్సవం

విశాలాంధ్ర – రెంటచింతల : మండలంలోని పాల్వాయి జంక్షన్లోని షిరిడి సాయి ఆలయ 25వ వార్షికోత్సవ వేడుకలను గురువారం వైభవంగా నిర్వహించారు. సాయి దివ్య పూజా కార్యక్రమాల్లో ముందుగా పుష్పగిరి పీఠాధిపతులు విద్వాన్ సింహభారతి స్వామి వారిచే ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అర్చకులు జిగురు వెంకటలక్ష్మి నరసింహ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి హోమం, పూర్ణాహుతి, కాకడ హారతి, సంధ్యా హారతి, అభిషేకాలు తదితర ప్రత్యేక పూజలు జరిగాయి. సాయినాధుని కీర్తిస్తూ సాయి భక్తులు సంకీర్తనలు ఆలపించారు. ఆలయ అర్చకులు గోపాల్ పాండేచే భక్తులకు తీర్థప్రసాదాల వితరణ, దాతల సహకారంతో అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పరిసర గ్రామాల నుంచి సాయి భక్తులు విశేషంగా పాల్గొన్నారు. భక్తుల సాయి సంకీర్తనలు,స్మరణలతో ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మికత వెల్లివిరిసింది.

సత్యసాయి అన్నదాన పథకానికి రూ. లక్ష విరాళం

విశాలాంధ్ర–దుర్గి: మండల కేంద్రమైన దుర్గి శ్రీసత్యసాయి కళ్యాణ మండపంలో గత కొన్ని సంవత్సరాలుగా పథకం నిర్వాహకులు పలుచూరి సుబ్బారావు దాతల సహకారంతో ప్రతి గురువారం అనాథలు,వృద్ధులు, పేదలకు అన్నదానం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ బృహత్తర కార్యక్రమానికి దుర్గికి చెందిన యెనుముల వెంకటేశ్వర్లు విరాళం అందించడానికి గురువారం సత్యసాయి మందిరానికి విచ్చేశారు. మందిరంలో జరుగుతున్న అన్నదాన కార్యక్రమాన్ని చూసి ముందుకొచ్చారు. ఈమేరకు వెంకటేశ్వర్లు రూ. లక్ష నగదును నిర్వాహకులు సుబ్బారావు, కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం దాత వెంకటేశ్వర్లును కమిటీ శాలువాతో సన్మానించారు. ఆయన తొలత సత్యసాయిబాబాను దర్శించుకున్నారు.

క్రీడావేదిక ప్రారంభం

విశాలాంధ్ర–పెదకూరపాడు: అత్తిమళ్ళ నలిని జ్ఞాపకంగా క్రీడా వేదిక నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడు జిల్లా పరిషత్ హైస్కూల్లో పెదకూరపాడు మాజీ సర్పంచ్ అత్తి మల్ల నలిని జ్ఞాపకార్థంగా రూ. 75 వేలు వెచ్చించి విద్యార్థుల కొరకు క్రీడ వేదికను ఏర్పాటు చేయటం శుభపరి ణామని స్థానిక ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. పాఠశాల అవరణలో కార్యక్రమంలో హాజరై ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పి 4 ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు చేయటం ద్వారా గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి గుడిపూడి రాజు, వల్లమూడి అప్పారావు, సిహెచ్ బుల్లిబాబు, మద్ది రాల గంగాధర్, నెల్లూరు మల్లికార్జున, మక్కిన సాగర్, నాదెండ్ల కల్పన, ముం తాజు మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ హైస్కూల్ హెచ్ఎం కెవిరమణ, పిడి నాగరాజు పాల్గొన్నారు.

విత్తన దుకాణాలలో తనిఖీలు

విశాలాంధ్ర–నరసరావుపేట: పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో పలు విత్తనాలు విక్రయించే దుకాణాలపై గురువారం తనిఖీ నిర్వహించారు. విత్తన డీలర్లు కలుపు మందును తట్టుకొనే (హెచ్ టి ప్రత్తి విత్తనాలు) ప్రత్తి విత్తనాలు నిల్వలు, అమ్మకాలకు మన రాష్ట్రంలో అనుమతి లేదు. అటువంటి ప్రత్తి విత్తనాలు విక్రయించటం చట్టరీత్యా నేరం, కావున అటువంటి నిషేధిత ప్రత్తి విత్తనాలు, ఎవరైనా విత్తన డీలర్లు నిల్వలు మరియు అమ్మకాలు జరుపుచున్నారా అని తనిఖీలు నిర్వహించటం జరిగిందని అధికారులు తెలిపారు. ఈ తనిఖీ లలో విత్తన డీలర్లు దగ్గర ఇప్పటి వరకు ఎటువంటి ప్రత్తి విత్తనాలు నిల్వలు లేవని గుర్తించారు. ప్రత్తి విత్తనాల నిల్వలు వచ్చిన వెంటనే సదరు విత్తన డీలర్లు మండల వ్యవసాయ అధికారి వారికి తెలియచేసి వారి అనుమతి మేరకు విక్రయాలు జరపాలని, ప్రతి విత్తన డీలర్ రైతులకు తప్పనిసరిగా విత్తన కొనుగోలు రసీదు ఇవ్వాలని తెలిపారు. ఈ తనిఖీలలో నరసరావుపేట ఏ డి ఏ పి. మస్తానమ్మ, నరసరావుపేట మండల వ్యవసాయ అధికారి వి.నరేంద్ర బాబు , ఏ ఈ వో బ్రహ్మయ్య పాల్గొన్నారు.

వినుకొండలో అగ్నిమాపక వారోత్సవాలు

విశాలాంధ్ర – వినుకొండ : వినుకొండ అగ్నిమాపక వారోత్సవాలు సందర్భంగా నాల్గవ రోజు వినుకొండ అగ్నిమాపక కేంద్రం యొక్క కేంద్రాధికారి, సిబ్బంది వినుకొండ పట్టణం నరసరావు పేట రోడ్డులో గల నిర్మల ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో బాలబాలికలకు ,ఉపాధ్యాయులకు, స్కూల్ సిబ్బందికి వేసవి కాలం లో పాటశాల యొక్క తరగతి గదులలో అగ్ని ప్రమాదాలు సంభవిస్తే ఏ విధంగా వాటినుండి బయటపడాలి అనేది రెస్క్యూ మెథడ్స్, సిపిఆర్ చేసే పద్ధతి డెమో ద్వారా అవగాహన కల్పించారు. గ్యాస్ ఫైర్ యాక్సిడెంట్లు, ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ,అగ్ని ప్రమాదాలు జరిగిన తరువాత ఎటువంటి నివారణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వినుకొండ అగ్నిమాపక కేంద్ర అధికారి నాగేశ్వరరావు, లీడింగ్ ఫైర్ మాన్ కే. శ్రీనివాసరావు, డ్రైవర్, ఆపరేటర్స్ ఎస్వి. రమణారెడ్డి, కె. రవికుమార్, ఫైర్ మాన్స్ ఎస్ .కేశవ బాబు, జి. ప్రభాకర్ రెడ్డి, ఎం. కోటేశ్వరరావు, ఎస్.కె .మస్తాన్, ఎం. మల్లికార్జున రావు, హోంగార్డ్స్ రామకృష్ణారావు, భాషఖాన్, మస్తాన్ వలి , శ్రీను పాల్గొన్నారు.

రెడ్ బుక్ పాలనలో యథేచ్ఛగా రెచ్చిపోతున్న శక్తులు

– శాంతి భద్రతలను గాలికొదిలేసి చోద్యం చూస్తున్న పోలీసులు

విశాలాంధ్ర – వినుకొండ : ఈపూరు మండలం కొచ్చర్ల గ్రామంలో ఉద్రిక్తత ఈపూరు మండలం కొచ్చర్ల గ్రామంలో కూటమి నేతలు, వైసీపీ సానుభూతిపరుల పై విచక్షణారహితంగా దాడిచేసిన కూటమి నాయ కులు. ఈ ఘటనలో వైసీపీ సానుభూతిపరులైన లచ్చిశెట్టి బుచ్చమ్మ, రాగాల భువనేశ్వరి, గాయాలపాలయ్యారు. గాయపడిన వారిని వినుకొండ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. వారిని వినుకొండ మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనా యుడు పరామర్శించారు. అనంతరం బొల్లా మీడియాతో మాట్లాడుతూ. తెలుగుదేశం పార్టీ కేవలం వైయస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్య కర్తలపై కక్ష్య సాధించడానికి ఉపయోగిస్తోందని, ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధం అని తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు.

ఆరోగ్యమాత వార్షిక మహోత్సవానికి హాజరైన దొంతిరెడ్డి వేమారెడ్డి

విశాలాంధ్ర–తాడేపల్లి : తాడే పల్లి నులకపేటలో బాలయేసు దేవా లయ ప్రథమ వార్షికోత్సవం గురువారం జరి గింది. ఈ కార్యక్ర మానికి వైసీపీ మంగళగిరి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ దొంతిరెడ్డి వేమారెడ్డి పాల్గొని దీవెనలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదులమూడి డేవిడ్‌రాజు, ఎండీ గోరే బాబు, మాజీ కౌన్సిలర్, నియోజకవర్గ కార్మిక విభాగ అధ్యక్షులు రత్నాకరం, శ్రీనివాసరాజు, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు చందులూరి మల్లేశ్వరరావు, పాలంకి శ్రీనివాసరావు, సొరీ బత్తుల, రొడ్డ ఎలీషా, షఫీ తదితరులు పాల్గొన్నారు.

రేపు గుంటూరులో రన్ ఫర్ జీసస్ శాంతి ర్యాలీ

విశాలాంధ్ర–గుంటూరు సిటీ: క్రీస్తు పునరుద్ధానాన్ని పురస్కరించుకొని ప్రపంచ శాంతి, భారత దేశ సమైక్యత కొరకు ఈ నెల 19వ తేదీ శనివారం ఉదయం 6 గంటలకు గుంటూరు నగరంలోని వివిధ క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కోఆర్డినేటర్ పాస్టర్ రెవరెండ్ గనుపల్లి సతీష్ బాబు తెలియజేశారు. గురువారం స్థానిక సిఎస్ఐ చర్చినందు రన్ ఫోర్ జీసస్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పాస్టర్ సతీష్ బాబు మీడియాతో మాట్లాడుతూ క్రీస్తు పునరుద్ధానాన్ని ప్రపంచానికి చాటి చెప్పే విధంగా శాంతి సమానత్వంతో ఎదుటివారిని ప్రేమించాలనే క్రీస్తు ప్రేమను క్రియల్లో చూపించే విధంగా క్రైస్తవులు శాంతి సమాధానానికి చిహ్నమని తెలియజేస్తూ ఈ యొక్క రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. శనివారం నగరంపాలెంలోని వెస్ట్ పారిస్ చర్చి హయ్యర్ హాల్ నుండి ప్రారంభమై కలెక్టరేట్, కంకరగుంట ఫ్లైఓవర్, ఎన్టీఆర్ స్టేడియం, లక్ష్మీపురం, లాడ్జి సెంటర్, శంకర్ విలాస్, ఏసీ కాలేజి వద్ద ముగుస్తుందని నగరంలోని క్రైస్తవ విశ్వాసులు, ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మనుషుల మధ్య మానవ సంబంధాలు సహోదర ప్రేమ పెంపొందించేందుకు ప్రజలందరూ శాంతి సంతోషాలతో మెలుగుట కొరకు ఈ ర్యాలీ నిర్వహించటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ మల్లెల రాజు, పాస్టర్ పాల్ మనోహర్, బాబు ఆశీర్వాదం, రత్న ప్రసాద్, ఆనందపాల్, విల్సన్, పరిశుద్ధ రావు పాల్గొన్నారు.

శ్యాం సుందరరావుకు అంబేద్కర్ జాతీయ ప్రతిభా అవార్డు

విశాలాంధ్ర – గుంటూరు సిటీ : గుంటూరు రూరల్ పరిధి విజంనపాడులోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్–డేటా సైన్స్ విభాగంలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న ఫిరంగిపురం గ్రామానికి చెందిన డాక్టర్ తలకోల శ్యాం సుందర రావు అంబేద్కర్ జాతీయ ప్రతిభా అవార్డు అందుకున్నారు. స్థానిక ఏసీ కళాశాలలోని సమావేశ మందిరంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జాతీయ ప్రతిభ పురస్కార ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు చేతుల మీదుగా జ్ఞాపిక, ప్రశంసా పత్రంతో పాటు అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత డాక్టర్ శ్యాం సుందరరావు మాట్లాడుతూ విద్యా రంగ సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు రావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. అవార్డు రావడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు.

ఆళ్ళగడ్డ మృతికి సంతాపం

విశాలాంధ్ర – దాచేపల్లి : కృష్ణానదీ తీరానున్న కాట్రపాడు గ్రామానికి చెందిన ఆళ్ళగడ్డ కోటంరాజు (73) బుధవారం రాత్రి మృతి చెందారు. గ్రామాభివృద్ధికి విశేష కృషి చేశారు. అన్ని పార్టీల నాయకులు, ఊరి ప్రజలు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. గురువారం అంత్యక్రియలు నిర్వహించారు.

జవహర్ రాణికి పలువురి అభినందనలు

విశాలాంధ్ర–కాకుమాను : స్థానిక సన్నపనేని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఉపాధ్యాయినీగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ ఈ నెల 31న ఉద్యోగ విరమణ చేయనున్న మక్కెన జవహర్ రాణికి గురువారం పాఠ శాల ప్రధానోపాధ్యాయుడు బి.సత్యం అధ్యక్షత ఏర్పాటు చేసిన సన్మాన సభలో పలువురు ప్రముఖులు జవహర్ రాణికి అభినందనలు తెలిపారు. సన్మాన సభకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రసాద్ సీడ్స్ అధినేత కారుమంచి ప్రసాద్ బాబు మాట్లాడుతూ జవహర్ రాణి తన శేష జీవితాన్ని సుఖశాంతులతో గడపాలని, తన సేవలను పాఠశాలకు ఇకపై కూడా అందించాలని విజ్ఞప్తి చేశారు. అభినందించిన వారిలో ప్రముఖ పారిశ్రామికవేత్తలు యార్లగడ్డ అంకమ్మ చౌదరి, పోలినేని అంకమ్మ చౌదరి, లావు తిరుమలేశ్వర ప్రసాద్, దాసరి శేషగిరిరావు, అరవపల్లి కృష్ణమూర్తి, ముద్దన రాఘవయ్య, రావి శివరామకృష్ణయ్య, మామిళ్ళపల్లి రామ్ గోపాల్, ఎంపీడీవో యుగకీర్తి, ఎంఈఓలు కేఎఫ్ కెన్నెడీ, ముద్దన శ్రీనివాసరావు, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, తదితరులు ఉన్నారు.